CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 119 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 4 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 119 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 4 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం

- పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు
- దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి



**పెన్ పవర్ డెస్క్:**పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్–డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (జవీ×జు) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 51.2 శాతం వాటాను ఆకర్షించడం గమనార్హం.

## తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది

- పోరాట పటిమ, చైతన్యం, తెగింపు తెలంగాణ నుంచే వచ్చాయన్న పవన్ కల్యాణ్
- రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్న పవన్ కల్యాణ్
- పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని జనసైనికులకు సూచన



**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ప్రసాదించిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత

వివరాలు 2లో..



## నటుడు విజయ్, రాహుల్ గాంధీ మంచి మిత్రులు

### టీవీకే పార్టీ అధికార ప్రతినిధి

- టీవీకే, కాంగ్రెస్ కూటమి పొత్తుకు సంకేతాలు ఇచ్చిన అధికార ప్రతినిధి
- మతతత్వానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో రెండు పార్టీల విధానాలు ఒకేలా ఉంటాయని వ్యాఖ్య
- ఆ కోణంలో కాంగ్రెస్, టీవీకే భాగస్వాములన్న ఫెలిక్స్ గెరాల్డ్

వివరాలు 2లో..

## వెనెజులాపై అమెరికా దాడి... భగ్గుమన్న రష్యా, ఇరాన్, క్యూబా



- వెనెజులాపై అమెరికా భారీ సైనిక దాడి, అధ్యక్షుడు మదురో నిర్బంధం!
- ఇది సార్వభౌమాధికారంపై దాడిగా అభివర్ణించిన పలు దేశాలు
- అమెరికా చర్యను తీవ్రంగా ఖండించిన రష్యా, ఇరాన్, క్యూబా
- వెంటనే ఐరాస భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్
- వెనెజులా ప్రజలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేసిన రష్యా

వివరాలు 2లో..

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం



- కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో తెలిపిన కేంద్రమంత్రి
- తన కుక్‌తో కలిసి ఢిల్లీలోని గడ్కరీ ఇంటికి వెళ్లిన ఫరా ఖాన్
- తన మామకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం మాత్రమే ఇచ్చినట్లు వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**గతంలో ఒకసారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన ప్పుడు అడ్డుగా ఉన్న తన సొంత మామ ఇంటిని సైతం తొలగించినట్లు కేంద్ర

వివరాలు 2లో..

## గోవిందరాజస్వామి ఆలయంపైకి ఎక్కిన మందుబాబు... భూమన తీవ్ర వ్యాఖ్యలు

### ఆలయంపైకి మందుబాబు ఎక్కడం చాలా దుణమన్న భూమన

### కూటమి ప్రభుత్వంలో టీటీడీ ప్రతిష్ట మంటగలుస్తోందని వ్యాఖ్య

### టీటీడీ ఛైర్మన్ వీఐపీల సేవలో మునిగిపోయారని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో జరిగిన ఘటన టీటీడీ భద్రతా వ్యవస్థపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఆలయ రాజగోపురంపైకి మద్యం సేవించిన ఒక వ్యక్తి ఎక్కి.. "మందు ఇవ్వకపోతే కిందకు దిగను" అంటూ హల్‌చల్ చేయడం భక్తులను కలవరపెట్టింది. ఈ ఘటనపై టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సంఘటన జరగడం భద్రత ఎంత డొల్లగా ఉందో స్పష్టంగా చూపిస్తోందని ఆయన

వివరాలు 2లో..

## జగన్ కష్టాన్ని తన ఖాతాలోకి వేసుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు

- భోగాపురం విమానాశ్రయం ఘనత జగన్ దేనన్న అమర్నాథ్
- ఉత్తరాంధ్ర ప్రజల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కితాబు
- ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన ఘనత పూర్తిగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కొనియాడారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూ సమీకరణ, భూ వివాదాల పరిష్కారం అన్నీ జగన్ హయాంలోనే జరిగాయని

వివరాలు 2లో..

## "ఎక్కువ తోమకండి సార్, అరిగిపోతాం"... చంద్రబాబుతో సరదా ఘటనలు గుర్తుచేసుకున్న ఎల్వీ

- పని విషయంలో చంద్రబాబు చాలా సీరియస్‌గా ఉంటారని వెల్లడి
- వినాయక చవితి రోజు కూడా బస్సులోనే రివ్యూ పెట్టారని గుర్తుచేసుకున్న వైనం
- ఆయన హయాంలోనే హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డులో ప్రపంచ స్థాయి సంస్కరణలు
- గతంలో అధికారులకు విలువ ఉండేదని, ఇప్పుడు ఆ స్క్రిప్ట్ మారిపోయిందని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి రిటైర్ అయిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో తనకున్న అనుబంధాన్ని, ఆయన పనితీరును వివరిస్తూ ఒక ఆసక్తికరమైన ఘటనను పంచుకున్నారు.

వివరాలు 2లో..

## ఆకాశంలో అద్భుతం..2026లో కనువిందు చేసిన తొలి సూపర్‌మూన్



**పెన్ పవర్ డెస్క్:**ఆకాశంలో అద్భుతం.. చందమామ జిగేల్ మంటూ వెలుగులు చిమ్ముతూ చూసేవారిని అబ్బురపర్చాడు. సాధారణ పౌర్ణమికంటే పెద్దదిగా, ప్రకాశవంతంగా చంద్రుడు కనిపించాడు. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఆకాశంలో సూర్యాస్తమయం తర్వాత ప్రకాశవంతంగా, పెద్దగా దర్శనమిచ్చాడు. 2026లో తొలిసారి స్కైవాచర్లకు కనువిందు చేశాడు సూపర్ మూన్. వోల్ఫ్ పౌర్ణమి సందర్భంగా

వివరాలు 2లో..


## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం





- కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో తెలిపిన కేంద్రమంత్రి
- తన కుక్‌తో కలిసి ఢిల్లీలోని గడ్కరీ ఇంటికి వెళ్లిన ఫరా ఖాన్
- తన మామకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం మాత్రమే ఇచ్చినట్లు వెల్లడి


**పెన్ పవర్ డెస్క్:**గతంలో ఒకసారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టినప్పుడు అడ్డుగా ఉన్న తన సొంత మామ ఇంటిని సైతం తొలగించినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పని విషయంలో తనకు అందరూ సమానమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో కేంద్రమంత్రి ఈ విషయాలు తెలిపారు. తన కుక్ దిలీప్‌తో కలిసి ఫరా ఖాన్ ఢిల్లీలోని గడ్కరీ నివాసాన్ని సందర్శించారు. గడ్కరీ తన భార్య కాంచన్‌తో కలిసి ఫరా ఖాన్ వ్లాగ్‌లో పాల్గొన్నారు.తన గ్రామంలో రోడ్డు వేయాలని ఫరా ఖాన్ కుక్ దిలీప్ వ్లాగ్‌లో కేంద్రమంత్రిని అభ్యర్థించారు. దీంతో అతడి ఇంటి మీదుగా రోడ్డు వేయాలని

వివరాలు 2లో..

## కొనసాగుతున్న మరో ఎన్ కౌంటర్... 12 మంది మావోయిస్టుల మృతి

- దక్షిణ బస్తర్ జిల్లా అడవుల్లో కాల్పుల మోత
- ఉదయం 5.30 గంటలకు ప్రారంభమైన కాల్పులు
- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్



**పెన్ పవర్ డెస్క్:**ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి మావోయిస్టులపై భద్రతా బలగాలు విరుచుకుపడుతున్నాయి. బీజాపూర్ జిల్లా దక్షిణ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి. దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందన్న సమాచారం అందడంతో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### బ్రెయిలీ లిపి రూపశిల్పికి శతకోటి వందనాలు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఒక బిలియన్ అంగవైకల్యం ఉన్న అభాగ్యుల ఉన్నారు. వీరిలో దృష్టి లోపం లేదా దోషం ఉన్న వారు జీవితాంతం చీకటిలో బతుకుతూ, పౌర సమాజానికి దూరంగా, పరిమిత కదలికలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంధులు ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగ ఉపాధులు, విద్యాభ్యాసం లాంటి కనీస అవసరాలకు దూరంగా బతుకులను ఈడుస్తున్నారు. అంధుల్లో అధిక శాతం పేదరికం, హింస, నిర్లక్ష్యం, దుర్వినియోగం, స్వేచ్ఛ, ఒంటరితనం, పరిమిత సమాచారం, మానవ హక్కుల ఉల్లంఘనలను నిత్యం అనుభవిస్తున్న వారే అధికంగా ఉండడం విచారకరం. దృష్టి దోషంతో బాధపడుతున్న వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడం, వారి అభ్యున్నతికి కృషి చేయడం, విద్యావకాశాలు కల్పించడం, ఉద్యోగ ఉపాధుల్లో వారికి పెద్ద పీట వేయడం లాంటి లక్ష్యాలను అధిగమించడంతో ఆ వర్గాలకు బ్రెయిలీ లిపి ఒక అద్భుత వరంగా మారడంతో ప్రతి ఏట 04 జనవరిన ప్రపంచ మానవాళి "ప్రపంచ బ్రెయిలీ దినం" ఘనంగా నిర్వహిస్తున్నది. బ్రెయిలీ లిపిని కనుగొన్న అంధ మేధావి "లూయిస్ బ్రెయిలీ" పుట్టిన రోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. అక్షరాలు, అంకెలు, లెక్కలు, సంగీత సంకేతాలు, శాస్త్రీయ సంకేతాలను సూచించడానికి పేపరుపై ఆరు చుక్కలతో రాసిన విలక్షణ లిపిని ఇతర అంధులు తమ చేతి స్పర్శతో చదువుకోగల ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష" అని పిలుస్తున్నాం. 19వ శతాబ్దంలో లూయిస్ బ్రెయిలీ తన 11వ ఏటనే ప్రారంభించిన బ్రెయిలీ లిపిని తొమ్మిదేళ్లు శ్రమించి ఒక నిర్దిష్ట రూపం ఇవ్వడం జరిగినా తను చనిపోయిన తర్వాత మాత్రమే ఈ లిపికి బహుళ ఆదరణ లభించడం ప్రారంభమైనది. పూర్తి, పాక్షిక అంధులకు అపురూప వరంగా నిలుస్తున్న బ్రెయిలీ లిపిని ఉపయోగించుకున్న అంధులు తమ విద్య, విజ్ఞానం, భావ ప్రకటన స్వేచ్ఛ, అభిప్రాయాల వితరణ, ఉద్యోగ ఉపాధులు, సామాజిక సమ్మిళిత అంశాల్లో ముందుకు సాగడం హర్షదాయకం. 04 జనవరి 1809న జన్మించిన లూయిస్ బ్రెయిలీ తన 3వ ఏట జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు దృష్టిని కోల్పోయినప్పటికీ పాఠశాల విద్యను చురుకుగా కొనసాగిస్తూనే అంధులకు ఉపయుక్తం అయ్యే విధంగా ప్రత్యేక లిపిని రూపొందించడం ప్రారంభించారు. అంధులు చదవడం, రాయడానికి ఉపయోగపడుతున్న బ్రెయిలీ లిపి నేటి అంధుల పాఠశాలల ఉపాధ్యాయులకు, అంధ విద్యార్థులకు, తల్లితండ్రులకు, సంరక్షకులకు, శాస్త్ర సాంకేతిక నిపుణులకు ఒక సవాళుగా నిలుస్తున్నది. నేడు ప్రపంచవ్యాప్త అంధ వర్గాలకు అద్వితీయ వరంగా మారిన బ్రెయిలీ లిపి నేడు విశ్వవ్యాప్త విద్యాలయాల్లో బోధనలకు ఉపయోగపడడం, వారి అభ్యున్నతికి బాటలు వేయడం, అంధుల చీకటి బతుకుల్లో వెలుగులు నింపడం జరుగుతోంది. లూయిస్ బ్రెయిలీ కనుగొన్న ఈ ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష లేదా లిపి"గా పిలుచుకోవడం సముచితంగానే కాకుండా బ్రెయిలీ చేసిన కృషికి విలక్షణ గుర్తింపుగా నిలుస్తున్నది. బ్రెయిలీ లిపిని ఆసరాగా చేసుకొని అంధులు పేదరికంలోంచి బయట పడడం, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయడం, మానవ హక్కులను అనుభవించడం, మేధావులుగా నిలవడం, ఉద్యోగ ఉపాధులు పొందడం నిరంతరం కొనసాగాలని కోరుకుందాం. 2026 ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ ఇతివృత్తంగా "అంధులు, దృష్టిదోషం ఉన్న అభాగ్యులను అక్కున చేర్చుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. అంధుల సాధికారతకు పెద్ద పేట వేస్తూ బ్రెయిలీ లిపి చుక్కలతో వారి ముఖాల్లో ఆనందభాష్పాలను దర్శిద్దాం. బ్రెయిలీ జీవితం అంధులకే కాకుండా చూపుగల మనందరికి కూడా దారి దీపం కావాలి, మనకు నిత్య ప్రేరణగా నిలవాలి.

# తెలంగాణ నేల నాకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది

- మొదటి పేజి తరువాయి

పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన రాజకీయ జీవితంలో పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని ఆయన అన్నారు.(రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పోటీ చేయడం మాత్రం అలవాటు చేసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని అన్నారు. వ్యక్తిగతంగా తనకు ఎవరూ శత్రువులు కాదని ఆయన స్పష్టం చేశారు. తమ పోరాటం వ్యక్తులపై కాదని, విధానాలపైనే అని అన్నారు.ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే జనసేన రాజకీయాల్లో పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జన సైనికుడిపై ఉందని అన్నారు. వంద మైళ్ల దూరం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని గుర్తుంచుకోవా

లని హితవు పలికారు.జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తల సమావేశంలో ఆయన సూచించారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కల్యాణ్ అన్నారు. కష్టకాలంలో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని ఆయన అన్నారు.

# నటుడు విజయ్, రాహుల్ గాంధీ మంచి మిత్రులు

తమ పార్టీ అధినేత, నటుడు విజయ్, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మంచి మిత్రులని టీవీకే పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ తెలిపారు. రానున్న తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో టీవీకే, కాంగ్రెస్ కూటమి ఏర్పాటుకు కసరత్తులు జరుగుతున్నాయని, ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనేతలతో టీవీకే అధ్యక్షుడు విజయ్ చర్చిస్తున్నారని ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో పొత్తుకు సంకేతాలు ఇచ్చారు. లౌకికవాదం, మతతత్వానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో టీవీకే, కాంగ్రెస్ పార్టీ విధానాలు ఒకే విధంగా ఉంటాయని అన్నారు. ఆ కోణంలో చూస్తే తాము భాగస్వాములమని అన్నారు. విజయ్, రాహుల్ గాంధీ కూడా మంచి మిత్రులని పేర్కొన్నారు. కాంగ్రెస్, టీవీకే పొత్తుకు చాలా

అవకాశాలు ఉన్నప్పటికీ, ఇరువర్గాలు కొన్ని విషయాలపై చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు.

పొత్తు ప్రతిష్ఠంభనకు తమిళనాడు కాంగ్రెస్ పార్టీయే కారణమని అన్నారు. ఇక్కడి నేతలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం టీవీకేతో కలవడానికి వెనుకడుగు వేస్తున్నారని ఆరోపించారు. ఇరుపార్టీల మధ్య పొత్తు కుదిరితే మైనారిటీ, బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా కాపాడుకోవచ్చని అన్నారు.

## ఆకాశంలో అద్భుతం..2026లో కనువిందు చేసిన తొలి సూపర్‌మూన్

- మొదటి పేజి తరువాయి

కనిపించే ఈ సూపర్ మూన్ వోల్ఫ్ మూన్ అని కూడా అంటారు. సాధారణ పౌర్ణమికంటే పెద్దదిగా, ప్రకాశవంతంగా కనిపించింది. ఈ ఏడాది సాధారణ పౌర్ణమి కంటే దాదాపు 30 శాతం ప్రకాశవంతంగా , దాదాపు 14 శాతం పెద్దదిగా కనిపించాడు. చాలా మంది స్కైవాచర్లు ఎటువంటి ప్రత్యేక పరికరాలు లేకుండా దృశ్యాన్ని ఆస్వాదించారు. గౌహతిలో చంద్రుడు వెచ్చని నారింజ-పసుపు రంగులో తక్కువ ఎత్తులో కనిపించాడు. భువనేశ్వర్, కోల్ కతా, లక్నోలలో కూడా ఇదే దృశ్యం కనిపించింది. అక్కడ ప్రజలు ప్రకాశించే చంద్రుని ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. జనవరి నెలలో వచ్చే పౌర్ణమి చంద్రుడిని వోల్ఫ్ మూన్ అని పిలుస్తారు. ఉత్తరాది జానపద కథల నుంచి ఈ పేరు వచ్చింది. అక్కడ ప్రజలు దీర్ఘ శీతాకాలపు రాత్రులలో తోడేళ్ళు ఎక్కువగా అరుస్తాయని నమ్ముతారు. చంద్రుడిని కొన్నిసార్లు యూల్ తర్వాత చంద్రుడు అని కూడా పిలుస్తారు.సూపర్ మూన్ ను కంటితో చూడొచ్చు. అయితే బైనాక్యులర్లు, చిన్న టెలిస్కోప్ లను ఉపయోగించి చూస్తే చంద్రుని ఉపరితలం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. అక్టోబర్ లో ప్రారంభమై నాలుగు నెలలు సాగిన సూపరమూన్ పరుగుకు సూపర్మూన్ ముగింపు పలికింది. ఇలాంటి అద్భుత దృశ్యాలను చూడాలంటే.. 2026 చివరి వరకు వేచి చూడాల్సిందే.

## జగన్ కష్టాన్ని తన ఖాతాలోకి వేసుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

అమర్నాథ్ గుర్తుచేశారు. భూములు ఇచ్చిన రైతులు, బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో దాదాపు రూ. 1,100 కోట్ల భారీ పరిహారాన్ని జగన్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇది గత ప్రభుత్వాలు చేయలేని పని అని వ్యాఖ్యానించారు. 2023 మే 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు జగన్ శంకుస్థాపన చేశారని, 2025 డిసెంబర్ నాటికి తొలి విమానం ల్యాండ్ అయ్యేలా జీఎంఆర్ సంస్థకు స్పష్టమైన టార్గెట్ ఇచ్చారని తెలిపారు. అదే ప్రణాళికలో భాగంగానే ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అయితే ఎన్నికల ముందు ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టేందుకు 2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు హడావిడిగా శంకుస్థాపన చేశారని అమర్నాథ్ ఆరోపించారు. మొత్తం 2,700 ఎకరాలు అవసరమైతే, చంద్రబాబు హయాంలో 250 ఎకరాలు కూడా సేకరించలేదని తీవ్ర విమర్శలు చేశారు. జగన్ చేసిన కష్టాన్ని, ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలితాన్ని తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని అమర్నాథ్ మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనికి అసలు శిల్పి జగనేనని చెప్పారు.

# వెనెజులాపై అమెరికా దాడి... భగ్గుమన్న రష్యా, ఇరాన్, క్యూబా

వెనెజులాపై అమెరికా శనివారం భారీ సైనిక దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బంధించి దేశం నుంచి తరలించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ప్రకటించారు. అమెరికా చేపట్టిన ఈ చర్యను రష్యా, ఇరాన్, క్యూబాతో సహా పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది వెనెజులా సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను దారుణంగా ఉల్లంఘించడమేనని మండిపడ్డాయి.అమెరికా చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని రష్యా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "ఇలాంటి చర్యలను సమర్థించుకోవడానికి ఉపయోగించే సాకులు నిలకడలేనివి. కేవలం సైద్ధాంతిక శత్రుత్వం వల్లే ఈ దాడి జరిగింది. లాటిన్ అమెరికా శాంతి క్షేత్రంగానే ఉండాలి. వెనెజులా తన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే హక్కుకు హామీ ఇవ్వాలి. వెనెజులా ప్రజలకు మా సంఘీభావం ఉంటుంది" అని రష్యా స్పష్టం చేసింది. ఈ అంశంపై తక్షణమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలన్న వెనెజులా డిమాండ్‌కు రష్యా మద్దతు ప్రకటించింది.మరోవైపు, క్యూబా అధ్యక్షుడు మిగ్యూల్ డియాజ్-కెనెల్ ఈ దాడిని 'నేరపూరిత చర్య'గా అభివర్ణించారు. ఇది వెనెజులా ధైర్యవంతులైన ప్రజలపై జరుగుతున్న 'అగ్రరాజ్య ఉగ్రవాదం' అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ కూడా అమెరికా చర్యను పిరికిపంద చర్యగా ఖండించారు.ఇరాన్ విదేశాంగ శాఖ కూడా అమెరికా దాడిని తీవ్రంగా ఖండించింది. ఇది దురాక్రమణ చర్య అని, ఐక్యరాజ్యసమితి చార్టర్ ప్రాథమిక సూత్రాలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. తన సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునే హక్కు వెనెజులాకు ఉందని, అమెరికా 'దండయాత్ర'ను తక్షణమే ఆపడానికి అంతర్జాతీయ సమాజం తన చట్టపరమైన, నైతిక బాధ్యతను నెరవేర్చాలని ఇరాన్ పిలుపునిచ్చింది.

## కొనసాగుతున్న మరో ఎన్ కౌంటర్... 12 మంది మావోయిస్టుల మృతి

- మొదటి పేజి తరువాయి

డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఈ క్రమంలో ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో అటవీ ప్రాంతంలో దాగి ఉన్న మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భద్రతా బలగాలు కూడా వెంటనే ప్రతిస్పందించడంతో రెండు వైపులా ఎదురుకాల్పులు జరిగాయి.కాల్పులు ముగిసిన తర్వాత ఆ ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టిన భద్రతా బలగాలకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఘటనా స్థలిలో 3 ఏకే-47 రైఫిళ్లతో పాటు, పలు ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే, ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉండే అవకాశముందని భావిస్తున్న భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. జవాన్ల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఎన్‌కౌంటర్ జరిగిన కచ్చితమైన ప్రదేశాన్ని అధికారులు ప్రస్తుతం బయటకు వెల్లడించలేదు. పూర్తి వివరాలు గాలింపు చర్యలు ముగిసిన తర్వాత వెల్లడించే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి.

# "ఎక్కువ తోమకండి సార్, అరిగిపోతాం"... చంద్రబాబుతో సరదా ఘటనలు గుర్తుచేసుకున్న ఎల్వీ

- మొదటి పేజి తరువాయి

పని రాబట్టడంలో చంద్రబాబు తీవ్రతను, అదే సమయంలో తన చమత్కారాన్ని గుర్తుచేసుకున్నారు. 'జర్నలిస్ట్ డైరీ' యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, చంద్రబాబుతో పనిచేయడం ఇబ్బందిగా కాకుండా, ఆయన ఆలోచనా వేగాన్ని అందుకోవడానికి చేసే ఒక తీవ్రమైన కృషిలా ఉండేదని ఆయన అభివర్ణించారు. ఆలోచనా శక్తి లేని అధికారుల్లోకి కూడా తన ఆలోచనలను ప్రవేశపెట్టడానికి చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నించేవారని, ఆయన్ను చూస్తే కొన్నిసార్లు జాలి కలిగేదని సరదాగా వ్యాఖ్యానించారు. ఒకానొక వినాయక చవితి రోజు జరిగిన గమ్మత్తైన సంఘటనను సుబ్రహ్మణ్యం గుర్తుచేసుకున్నారు. అధికారులందరితో కలిసి బస్సులో పర్యటిస్తున్నప్పుడు, అప్పటి హోంమంత్రి దేవేందర్ గౌడ్‌తో, "సార్, ఈరోజు మేమంతా వినాయకుడికి పూజ చేసుకోకుండా 'చంద్రుడిని' చూస్తున్నాం. మాకు ఏదో కీడు జరిగేలా ఉంది, మీరే కాపాడాలి" అని సరదాగా అన్నాను. నా మాటలకు ఆయన పెద్దగా నవ్వేశారు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు, చంద్రబాబు మమ్మల్ని బస్సు ఎక్కించి అక్కడే రివ్యూ మొదలుపెట్టారు. అప్పుడు కూడా వదల్లేదు" అని ఎల్వీ వివరించారు. ఆ రివ్యూ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "కొన్ని డిపార్ట్‌మెంట్లలో మార్పు కనిపిస్తోంది. కానీ దీనికోసం నేను ఎంత శ్రమపడాల్సి వచ్చింది? ఎంత తోమితే ఈ మార్పు వచ్చింది?" అని అన్నారని ఎల్వీ తెలిపారు. సరిగ్గా అదే సమయంలో తాను ఎదురుగా ఉండటంతో, "సార్, మమ్మల్ని మరీ ఎక్కువగా తోమకండి. అరిగిపోతాం" అని అన్నట్లు చెప్పారు. దానికి చంద్రబాబు నవ్వు ఆపుకుని, "నీతో ఇదే ప్రాబ్లం సుబ్రహ్మణ్యం, వర్క్‌ను సీరియస్‌గా తీసుకోవు" అని అన్నారని ఆనాటి సంభాషణను గుర్తుచేసుకున్నారు.

అయితే, చంద్రబాబు అంత సీరియస్‌గా పనిచేయడం వల్లే అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. ఆయన హయాంలో హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డులో ప్రపంచ స్థాయి సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆ సంస్కరణలను చూసి ప్రపంచ బ్యాంకు సైతం ఆశ్చర్యపోయిందని, వాటర్ సెక్టార్‌పై అధ్యయనం చేయాలనుకునే వారిని హైదరాబాద్‌కు పంపించేదని తెలిపారు. ఢిల్లీ జల్ బోర్డు బృందం కూడా

ఇక్కడికి వచ్చి తమ పనితీరును అధ్యయనం చేసిందని గుర్తుచేశారు. రెవెన్యూ పెంపు, జవాబుదారితనం, సిటిజన్ చార్టర్ వంటి అంశాలపై చంద్రబాబు లోతుగా దృష్టి సారించేవారని ఆయన ప్రశంసించారు.తొమ్మిది మంది ముఖ్యమంత్రుల వద్ద పనిచేసిన అనుభవం తనకు ఉందని చెబుతూ, గతంలో అధికారుల సలహాలకు, సూచనలకు ఎంతో గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ 'స్క్రిప్ట్ మారిపోయింది' అని ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అధికారులు స్వేచ్ఛగా పనిచేస్తూ, కొత్త ప్రయోగాలను ప్రోత్సహించే వాతావరణం ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు.

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం

- మొదటి పేజి తరువాయి

ఫరా ఖాన్ చమత్కరించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న కాంచన్ మాట్లాడుతూ, రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉందని తన తండ్రి ఇంటిని గడ్కరీ కూల్చివేశారని వెల్లడించడంతో వారంతా ఆశ్చర్యపోయారు.మీ మామకు కొత్త ఇల్లు కట్టించి ఇచ్చారా అని ఫరా ఖాన్ గడ్కరీని అడగగా, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తన మామ ఇంటిని కూల్చివేయవలసి వచ్చిందని ఆయన బదులిచ్చారు. ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి అందే పరిహారం అందేలా చూశామని చెప్పారు.

# గోవిందరాజస్వామి ఆలయంపైకి ఎక్కిన మందుబాబు... భూమన తీవ్ర వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు.గోవింద రాజస్వామి ఆలయంలో జరిగినది అత్యంత దారుణమని వ్యాఖ్యానించిన భూమన... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీ ప్రతిష్ఠ పూర్తిగా మంటగలుస్తోందని ఆరోపించారు. ఎంత సేపు గొప్పలు చెప్పుకోవడమే తప్ప, ఆలయ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేసింది ఏమీలేదని విమర్శించారు. ప్రస్తుత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వీఐపీ సేవల్లో మునిగి, ఆలయ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని భూమన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. తిరుమల కొండపై మద్యం, మాంసం సులభంగా దొరుకుతోందని, ఇది పవిత్రతకు భంగం కలిగించే విషయమని అన్నారు. వైకుంఠ ఏకాదశి రోజున భక్తులకు ఇచ్చిన దర్శన చిట్టా ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. దర్శనాల చిట్టాను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. భక్తుల గోడును పట్టించుకోవడం మానేశారని, తప్పులను సరిదిద్దుకునే ప్రయత్నమే కనిపించడం లేదని భూమన అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎంవో నుంచి వచ్చే సిఫార్సు లేఖలకే దర్శనాల్లో ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం

- మొదటి పేజి తరువాయి

మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పని విషయంలో తనకు అందరూ సమానమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో కేంద్రమంత్రి ఈ విషయాలు తెలిపారు. తన కుక్ దిలీప్‌తో కలిసి ఫరా ఖాన్ ఢిల్లీలోని గడ్కరీ నివాసాన్ని సందర్శించారు. గడ్కరీ తన భార్య కాంచన్‌తో కలిసి ఫరా ఖాన్ వ్లాగ్‌లో పాల్గొన్నారు.

తన గ్రామంలో రోడ్డు వేయాలని ఫరా ఖాన్ కుక్ దిలీప్ వ్లాగ్‌లో కేంద్రమంత్రిని అభ్యర్థించారు. దీంతో అతడి ఇంటి మీదుగా రోడ్డు వేయాలని ఫరా ఖాన్ చమత్కరించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న కాంచన్ మాట్లాడుతూ, రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉందని తన తండ్రి ఇంటిని గడ్కరీ కూల్చివేశారని వెల్లడించడంతో వారంతా ఆశ్చర్యపోయారు. మీ మామకు కొత్త ఇల్లు కట్టించి ఇచ్చారా అని ఫరా ఖాన్ గడ్కరీని అడగగా, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తన మామ ఇంటిని కూల్చివేయవలసి వచ్చిందని ఆయన బదులిచ్చారు. ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి అందే పరిహారం అందేలా చూశామని చెప్పారు.

# రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయం కులపతి సయ్యద్ అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా కలసిన విసి డా. కె.ధనుంజయరావు.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 03.**డా వైయస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె. ధనుంజయరావు విజయవాడ లోక్ భవన్ నందు, రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వవిద్యాలయం కులపతి శ్రీ సయ్యద్ అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందచేసి, శాలువతో సత్కరించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం తరుపున వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.ఎమ్. మాధవి కూడా ఉపకులపతి వెంట ఉన్నారు.
ఈ సందర్భంగా, గవర్నర్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పరిశోధనలు గురించి, విద్యా ప్రమాణాల గురించి అనేక సూచనలు చేసారు. ముఖ్యంగా, ఉద్యాన రైతులు నష్టపోకుండా ఉండేలా తక్కువ పెట్టుబడి వ్యవసాయ పద్దతులు ప్రచారం చేయాలని, ఎగుమతులు పెరిగేలా అంతర్జాతీయ మార్కెట్లుకు తగినట్టు విధానాలు రూపొందించి, తద్వారా రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా చూడాలని, ఈ విషయాలలో సంబంధిత శాఖ లతో సమన్వయంతో కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# రాబోయే గోదావరి పుష్కరాల విజయవంతానికి జిల్లా కలెక్టర్ సమయత్తం

**15 రోజులు పాటు ముస్సోరీ లో శిక్షణకు వెళ్తున్న జిల్లా కలెక్టర్**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 3:**గత పుష్కరాల్లో ప్రభుత్వ శాఖల పరంగా చేపట్టిన ,చేపట్టవలసిన పనులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, భక్తులకు అందించాల్సిన సేవలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి నగరంలోని మీడియా ను ఫీడ్ బ్యాక్ కోరారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వ శాఖలకు, ప్రైవేట్ సంస్థలు , ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆమె మీడియా నగర మీడియాతో ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. తాను 2016 ఐఏఎస్ బ్యాచ్ ని, ఈ నెల 5వ తేదీ నుంచి 15 రోజులపాటు ముస్సూరీలోని ఐఏఎస్ శిక్షణ కేంద్రంలో పునర్చణ తరగతులకు వెళ్తున్నానని, జిల్లా జాయింట్ కలెక్టర్ ఇన్చార్జి కలెక్టర్ గా వ్యవహరిస్తారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహా కుంభమేళా లో క్రౌడు మేనేజ్మెంట్లో వినియోగించిన ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని గోదావరి పుష్కరాల సమర్ధ నిర్వహణకు
వినియోగించే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. 2015 లో గోదావరి పుష్కరాలలో స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద జరిగిన విషాదకర సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కొందరు సీనియర్ జర్నలిస్టులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మీరు మాట్లాడుతూ పుష్కరాలను సాంస్కృతిక ఉత్సవాలుగా కాకుండా, ఆధ్యాత్మిక పరమైన భావన ను భక్తుల్లో ప్రభుత్వం ప్రచారం కల్పించాల
న్నారు. పుష్కర్ ఘాట్ లోనే కాకుండా ఏ ఘాట్ లోనైనా స్నానం ఆచరించిన పవిత్రమేనని భక్తులకు ప్రభుత్వం ప్రచారం కల్పించాలని, గోదావరి పరివాహ ప్రాంతాల్లోని కొవ్వూరు, నిడదవోలు అన్ని ఘాట్లలో మౌలిక వసతులను, క్రౌడ్ మేనేజ్మెంట్ ను అమలు చేయాలన్నారు. పుష్కరాల నాటికి గోదావరి నది కాలుష్యాన్ని నివారించాలని, ములన పడిన డేడికేటెడ్ ఛానల్ ను పునరుద్ధరణ చేయాలని కోరారు. సాంస్కృతి నగరంగా పేరు బడిన రాజమహేంద్రవరం నగరంలో నానాటికి కళా, సాంస్కృతిక కార్యక్రమాలు తగ్గుముఖం పట్టడంపై ఆవేదన చెందుతూ ఆనం కళా కేంద్రం ప్రదర్శనలకు అందుబాటులో అద్దెకి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఆమోదించిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులైనా హేవలాల్ బ్రిడ్జి ,ఇసుక తిన్నెలు ,పిచ్చుకలంక, గోదావరి నదిలో బోటింగ్ విహారం, వాటర్ స్పోర్ట్స్, మ్యూజియలను, గ్యాలరీలను, పార్కులను పర్యాటకంగా అభివృద్ధి పరచాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి జిల్లాలో పర్యాటక ప్రాంతాలు , సందర్శిన ప్రాంతాలపై టేబుల్ బుక్ ను ముద్రించి ప్రచారంలోకి తీసుకురావాలని యోచన ఉందన్నారు. నగరంలో కళా, సంస్కృతిక ప్రదర్శనలు జరగాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ ఆధారిత గోదావరి జిల్లాల్లో సంప్రదాయ వరి సాగు విధానం కన్నా ప్రకృతి వ్యవసాయ విధానాన్ని పాటించినట్లయితే తక్కువ పెట్టుబడులతో రైతులు ఆలోచించాలని కోరారు. ఈ జిల్లాలో పండించే పంటలకు ఆహార శుద్ధి పరిశ్రమలు పెరగాల్సిన అవసరం ఉందని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సబ్సిడీలు లభిస్తున్నాయన్నారు. రైతులు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జిల్లాలో రబీకి సరిపడా యూరియా నిల్వలు

**రైతులకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 03:**
జిల్లాలో రబీ సీజన్కు అవసరమైనంత యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని, మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి యూరియా వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వ్యవసాయం, ట్రాన్స్పోర్ట్, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్, సహకార శాఖల అధికారులతో జిల్లాలో యూరియా లభ్యతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని మండలాల వ్యవసాయ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజర య్యారు.మండలాల వారీగా యూరియా అందుబాటును జేసీ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 15,221 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 4,669 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఇందులో ప్రైవేటు రిటైల్ డీలర్ల వద్ద 2,444 మెట్రిక్ టన్నులు, పీఏసీఎస్ల వద్ద 614 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాల్లో 1,157 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు హోల్సేల్ డీలర్ల వద్ద 53 మెట్రిక్ టన్నులు, ఏపీ మార్క్ఫెడ్ వద్ద 400 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేకుండా అవసరమైన మేరకు మండల కేంద్రాలకు సరఫరా చేయడం జరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా సరఫరా సంతృప్తికరంగా ఉందని జేసీ తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగినంత యూరియా నిల్వలు మండలాల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే మండల వ్యవసాయ అధికారులు డీలర్లు, టీసీఎస్లు, ఎరువుల దుకాణాలపై ముమ్మర తనిఖీలు నిర్వహించి కృత్రిమ కొరత సృష్టించడం, ఎమ్మార్పీ ఉల్లంఘనలు, ఎరువుల మళ్లింపు వంటి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. యూరియా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని, ఐవీఆర్ఎస్ ఫీడ్బ్యాక్ మెరుగుపడేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయ్ కుమార్, లీగల్ మెట్రాలజీ డీసీ జనార్ధన రావు, డీసీవో బి. శ్రీనివాసరెడ్డి, ఆర్టీవో మురళీకృష్ణ, మార్కెటింగ్ ఏడీ కె.ఆర్.ఆర్. నాగేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతుల హక్కులు, ఆస్తుల పరిరక్షణకే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం



ఓదూరులో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం, పెన్ పవర్,జనవరి 3:**రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాల కారణంగా ఏర్పడిన భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రైతుల హక్కులు, ఆస్తులను కాపాడడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని ఓదూరు గ్రామంలో తహశీల్దార్ మృత్యుంజయరావు అధ్యక్షతన నిర్వహించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో పంపిణీ చేసిన పాత పాసు పుస్తకాలను రద్దు చేసి, పూర్తిస్థాయి నిర్ధిష్ట సమాచారంతో రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో భూ సమస్యలు విపరీతంగా పెరిగాయని, వాటికి పరిష్కారంగా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రైతుల హక్కులను కాపాడుతూ వారి ఆస్తులకు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అన్నదాతల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మృత్యుంజయరావు, వీఆర్వో లత, సీనియర్ అసిస్టెంట్ రామారావు, రామచంద్రపురం రూరల్ మండలం టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి నాయకులు అద్దంకి సత్య సాయి బాబా, సలాది కృష్ణ, కొండేపూడి శ్రీ నాగ తిరుపతిరావు, బుంగా అప్పారావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామ ప్రజలు, అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళ ఉద్యోగులకు సురక్షిత, ఒత్తిడి లేని పని వాతావరణం అవసరం

## లింగ భేదం లేని సమాన పని విభజనపై దృష్టి పెట్టాలి

## రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 3 :**మహిళలు పనిచేసే ప్రతి ప్రాంతంలో వారికి సురక్షితమైన, ఒత్తిడి లేని పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ (క్యాబినెట్ ర్యాంక్) డాక్టర్ రావిపాటి శైలజ స్పష్టం చేశారు.శనివారం స్థానిక ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలోని సెమినార్ హాల్లో మీడియా సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావిపాటి శైలజా మాట్లాడుతూ, నేటి మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరోవైపు ఉద్యోగ బాధ్యతలు సమతుల్యంగా నిర్వహించాల్సిన పరిస్థితి ఉందని, కుటుంబ సభ్యులు, కార్యాలయాల్లోని తోటి ఉద్యోగులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.
మహిళలు వారి హక్కులు, లభించే ప్రయోజనాలను సమగ్రంగా తెలుసుకోవాలన్నారు. మహిళా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు, విద్యార్థులు నిజ జీవితం సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధంగా మార్గనిర్దేశం చేయాలన్నారు.
సమాజంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో లింగ భేదం లేకుండా సమానంగా పని విభజన దృక్పథం మారాలని సూచించారు. విద్యార్థులను బాధ్యతగల భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, విద్యతో పాటు నైతిక విలువలను కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నతవిద్య మండలి అధికారి కృష్ణవేణి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్. కె. , ఐ సి డి ఎస్ పిడి టి. శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# గౌరవ వేతనాల చెల్లింపుకై మండల పరిషత్ సభ్యులు నిరసన





- నిలబడే మండల సమావేశానికి హాజరైన సభ్యులు
- నిరసనలతో అయోమయ స్థితిలో అధికారులు

**గంగవరం, పెన్ పవర్, జనవరి 3:**గంగవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. రెండున్నర ఏళ్లగా సర్పంచులకు ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం మంజూరు చేయకపోవడం పట్ల ,ప్రభుత్వం తీరును నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎంపీపీ కృష్ణారెడ్డి ,జడ్పిటిసి బేబీ రత్నం ,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు కేఎస్ ప్రభాకర్, వైస్ ఎంపీపీ రామ తులసి, గంగాదేవి ఆధ్వర్యంలో సర్పంచులు ఎంపీటీసీలు నిలబడి నిరసన వ్యక్తం చేశారు. గౌరవ వేతనాలు మంజూరు చేయకపోవడం చాలా అవమానకరమని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గౌరవ వేత్తనాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో లక్ష్మణరావు సభ్యులను కోరిన సభ్యులు నిలబడే సమావేశం హాజరవుతామని చెప్పడంతో పట్టు పట్టడంతో సమావేశం నిర్వహించగా ఎంపీపీ జడ్పిటిసి వైస్ ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు నిలబడే సమావేశంలో పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు నిలబడి నిరసన వ్యక్తం చేస్తూ సమావేశం జరపడంతో అధికారులు కొంత సమయం అయోమయ స్థితిలో ఉండిపోయారు. సమావేశాన్ని బహిష్కరించమని నిరసన ద్వారానే నిలబడే సమావేశాలకు హాజరు అవుతామని తమకు అభ్యంతరం లేనప్పుడు అధికారులకు అభ్యంతరం ఏమిటని సమావేశాన్ని సజావుగా నిర్వహించాలని ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని ప్రజా ప్రతినిధులు స్పష్టం చేయడంతో గత్యంతరం లేక మండల పరిషత్ సమావేశం కొనసాగించారు. సర్పంచుల పదవీకాలం ఇంకా ఉన్నప్పటికీ ప్రభుత్వం అర్ధరాత్రి జీవోలను ప్రవేశపెట్టి పంచాయతీ నిధులు ఖర్చు పెట్టకుండా అడ్డు పెట్టడం సమంజసం కాదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు . గత కొంతకాలంగా ప్రభుత్వం నుండి నిధులు రానప్పటికీ గ్రామాల అభివృద్ధికి సొంత నిధులను ఉపయోగించడం జరిగిందన్నారు. సంక్రాంతి పండుగ వేళ గ్రామాల్లో పనులు చేపట్టకుండా ప్రభుత్వం అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని సర్పంచులు అధికారులను నిలదీశారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖల ద్వారా నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వైద్యాధికారి భావన ,వ్యవసాయ అధికారి విశ్వనాథ్ ఎంఈఓ మల్లేశ్వరరావు, ఏపీఓ ప్రకాష్, ఏపిఎం అప్పలకొండ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ



**గంగవరం, పెన్ పవర్, జనవరి 3:**పెన్ పవర్ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ను శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కృష్ణారెడ్డి జడ్పిటిసి బేబీ రత్నం పలువురు ఎంపీటీసీలు సర్పంచులు ఆవిష్కరించారు. పెన్ పవర్ దినపత్రిక ప్రజా సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవను వారు కొనియాడారు. ఈ సందర్భంగా వారు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు గంగాదేవి, రామ తులసి, కో ఆప్షన్ సభ్యులు కె ఎస్ ప్రభాకర్ రావు, గంగవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జయకృష్ణ పట్నాయక్, ప్రెస్ క్లబ్ సభ్యులు రమేష్, శ్రీనివాస్ ,అనిల్ పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# 'మన చేనేత మీ చేయూత' చేనేత రంగ పునరుజ్జీవనానికి దోహదం

కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు



**పెన్ పవర్, ఉంగుటూరు జనవరి 3**
చేనేత రంగ అభివృద్ధికి, చేనేత కార్మికుల జీవనోపాధికి 'మన చేనేత మీ చేయూత' వంటి కార్యక్రమాలు కీలకంగా నిలుస్తాయని ఉంగుటూరు ఎమ్మెల్యే శ్రీ పత్సమట్ల ధర్మరాజు గారు అన్నారు.
ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మన చేనేత మీ చేయూత' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మరాజు గారు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కనకరాజు సూరి గారు, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కోటికలపూడి గోవిందరావు గారు, అప్కాబ్ చైర్మన్ శ్రీ గన్ని వీరాంజనేయులు గారు, జడ్పీ ఛైర్‌పర్సన్ శ్రీమతి గంటా పద్మశ్రీ గారు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి ఘంటశాల వెంకటలక్ష్మి గారు, డైరెక్టర్ శ్రీ చెనమళ్ళ చంద్రశేఖర్ గారు, భీమవరం జనసేన నాయకులు శ్రీ బండి రమేష్ గారు హాజరయ్యారు.
ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన చేనేత వస్త్రాలు, హస్తకళా ఉత్పత్తుల ప్రదర్శన–అమ్మకాల స్టాల్స్‌ను ఎమ్మెల్యే గారు ఇతర నేతలతో కలిసి సందర్శించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను పరిశీలించారు. చేనేత కార్మికులకు నేరుగా మార్కెట్ కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన క్షత్రియ కార్పొరేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే గారు అభినందించారు.
అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ధర్మరాజు గారు మాట్లాడుతూ, "చేనేత అనేది మన దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. దేశీయ చేనేత వస్త్రాలను వినియోగించడం ద్వారా లక్షలాది చేనేత కార్మిక కుటుంబాలకు జీవనాధారం లభిస్తుంది. 'మన చేనేత మీ చేయూత' వంటి కార్యక్రమాలు చేనేత రంగ పునరుజ్జీవనానికి ఎంతో ఉపయోగపడతాయి" అని అన్నారు.
ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తుందని, చేనేత ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానికంగా తయారయ్యే చేనేత వస్త్రాలు, హస్తకళా ఉత్పత్తులను ప్రజలు విస్తృతంగా వినియోగించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శ్రీమతి శరణాల మాలతీ రాణి గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీ పొత్తూరి కృష్ణం రాజు గారు, శ్రీ ఇందుకూరి రామకృష్ణం రాజు గారు, ఉంగుటూరు ఎ యమ్ సి చైర్మన్, జనసేన, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు, నాయకులు, గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, హస్తకళాకారులు, గ్రామ ప్రముఖులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలు పంపిణీ.

* రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 3:** రికార్డులు ట్యాపరింగ్ చేయకుండా బార్ కోడింగ్, ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. మండలంలోని బొబ్బిలంక గ్రామంలో పదిమంది రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం శనివారం మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో పాటు కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి నేతలు రెవెన్యూ రికార్డులను ట్యాపరింగ్ చేసి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించారని, వీటి ద్వారా సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకుని ఎగవేశారని విమర్శించారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. జగన్ ఇప్పటికీ అరాచకాలను ప్రోత్సహిస్తున్నారని, ఆయన పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల మిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు. తాతలు తండ్రుల నుండి వారసత్వంగా వచ్చిన ఆస్తి హక్కు పత్రాలపై తమ ఫోటోలు కాకుండా జగన్ ఫోటోలు ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేయడమే కాకుండా ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంకం శ్రీనివాస్, పెండ్యాల అసన్న బాబు, కదలి వెంకటేశ్వరరావు, సీతానగరం సొసైటీ అధ్యక్షుడు మట్ట వెంకటేశ్వరరావు, తదితరు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏ.టి.ఏ.యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

* ఏ.టి.ఏ.యూనియన్,అధ్యక్షులు,కార్యదర్శులు
* విద్యా శాఖ ప్రభుత్వ అధికారులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.3:** మండలంలోని రేఖపల్లి యం.ఆర్.సి.వనరుల కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ టీచర్స్ అసోసియేషన్,ఏ.టి.ఏ.యూనియన్, కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు యం.ఈ.ఓ.1.వి.వి.లక్ష్మీనారాయణ యం.ఈ.ఓ.2చిచ్చడి బాబురావు,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో,విద్యావ్య వస్థ బలోపేతానికిఏ.టి.ఏ.యూనియన్,చేస్తున్న కృషిని అభినందించారు. క్యాలెండర్‌లో పొందుపరిచిన సెలవుల పట్టిక మరియు విద్యాకు సంబంధిత సమాచారం ఉపా ధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,చూ సించారు. అనంతరం ఏ.టి.ఏ.యూనియన్ ప్రతినిధులు మండల ఏ. టి. ఏ.అధ్యక్షులు కారం రాము,ప్రధాన కార్యదర్శి కరటం కన్నయ్య,పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా తమ యూనియన్ పనిచేస్తుందని,ఏజెన్సీలో ఉద్యోగం నియామక చట్టం ఏ ర్పాటుచేయాలని డిమాండ్,చేశారు. క్యాలెండర్‌ను ఆవిష్కరించిన విద్యాశాఖ అధికారులకు ఏ.టి.ఏ. యూనియన్,తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మోసం కన్నయ్య, ఎ.ప్రశాంత్,కె.నాగార్జున టి.సుబ్బారావు,కారం సత్తిబాబు, కాక లక్ష్మణ్,దుమ్మిరి సురేష్,బి.రాముడు కె.ప్రసాద్, ఏ.జీ. హెచ్. ఎస్.సోములగూడెంహెచ్.ఎం.పి.సునీత విజయ కుమారి,సీత,వెంకటలక్ష్మి,రాజేశ్వరి,నాగమణి,సావిత్రి, ఎం.ఆర్.సి సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## డైమండ్స్ లయన్స్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవనం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 03.** సామాజిక సంస్కర్త మహిళా సాధికారత, సామాజిక సమానత్వం కోసం పోరాడిన
భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె సేవలకు గుర్తు చేసుకుంటూ మహిళా ఉపాధ్యాయులు గౌరవించుకోవడం అవసరం అని లయన్స్ 316జీ గవర్నర్ లయన్ ఎన్ వి.వి యస్ పాపారావు నాయుడు. ఇచ్చిన పిలుపు మేరకు మహిళా ఉపాధ్యాయకు సన్మానం స్ఫూర్తి దాయకం అని లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు
లయన్ తమ్మా బత్తుల సత్యనారాయణ అధ్యక్షతన విజయదుర్గా ట్రేడర్స్ సహకారం తో రామారావు పేట లో ని పేరిచర్ల నివాసం శ్రీ బృందావనం వద్ద తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరిపారు లయన్ పేరిచర్ల మురళీ కృష్ణం పేరిచర్ల ఫౌండేషన్ డైరెక్టర్ విశ్రాంత బ్యాంకు అధికారి ముదునూరి శివరామరాజు అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ, మహిళా విద్యకు సావిత్రి భాయి పూలే చేసిన అద్భుతమైన కృషిని గుర్తుచేసుకుంటూ మహిళా ఉపాధ్యాయలుకు తగు గౌరవం అందచేయడం అభినందనీయం అని సమాజంలో మహిళలు కు ఉన్నత స్థానం ఇవ్వాలని మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి లో మహిళా ఉపాధ్యాయులు కు శుభాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగా సామజిక సేవలు అందిస్తున్న మహిళా ఉపాధ్యాయులు లయన్ ఇంద్రవాణి. లయన్ కొత్తసుభద్ర. లయన్ కొత్త ఉమా మహేశ్వరీ లియో బొరుసు ధనలక్ష్మి లను శాలువాలతో సన్మానం జరిపి మిఠాయిలు. మొక్కలు అందించారు సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ
మహిళా విద్యకు పునాది ఆమె భారతదేశంలో మహిళల విద్యకు మార్గదర్శకురాలని వారి జయంతి రోజున సన్మానం చేయడం మా పై మరింత బాధ్యత పెరిగింది అని డైమండ్స్ లయన్స్ క్లబ్ లో మహిళలకు చోటు కల్పించి సామజిక సేవలో భాగస్వా ములను చేయడం సమాజంలో మా గౌరవం ఇనుమడింప చేయడం అంతర్జాతీయ లయన్స్ కుటుంబం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ కాళ్ల కార్తీక్ ధర్మ తేజ దాసరి గణిరాజు పేరిచర్ల సాయి శిరీష తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి



**ఏలూరు జనవరి 3 పెన్ పవర్:** ఉంగుటూరు నియోజకవర్గం బాదంపూడి పంచాయతీ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ పి నాగరాజు గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. ఆయన దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వీరమ్మ కుంట, పాత ముప్పర్రు, తోట గూడెం గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు. అనంతరం 24 జీవోలో బదిలీపై బాదంపూడి పంచాయతీ పంచాయతీ కి బదిలీపై వెళ్లారు. ఆయన వృత్తి పట్ల పెదపాడు పంచాయతీ అభివృద్ధి అధికారి, తోట గూడెం విశ్రాంత కార్యదర్శి వెంకటేశ్వరరావు,వినోద్ కుమార్, పంచాయతీ గుమస్తా జగన్, పెదపాడు మండలం కార్యదర్శులు, సహచర ఉద్యోగులు, సంతాపం ప్రకటించారు.

## విద్యార్థులు వ్యసనాలకి దూరంగా ఉండాలి - తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఈ స్వరాజ్య లక్ష్మీ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 03.** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండి చదువు పై దృష్టిని సారించి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకుని కష్టపడి చదువుకుని వారి వారి లక్ష్యాలను చేరుకోవాలని శ్రీమతి స్వరాజ్యలక్ష్మి అన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఎల్. అగ్రహారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన అవగాహన సదస్సులో విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలకు, డ్రగ్స్ కు ఆకర్షితులు కాకుండా ఉండాలని లేనియెడల వారి యొక్క ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుందని ఆమె తెలియజేశారు. ఈరోజు ఆమె డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు సమాజంలో వారి యెడల కలిగే ఆ గౌరవం తదితర విషయాలపై ఆమె విద్యార్థులకు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ దొరబాబు, సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయుని శ్రీమతి ఏ అనురాధ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన టీడీపీ నాయకులు



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 3:** తాడేపల్లి ఎస్ఆర్ కన్వెన్షన్ లో కమ్మ కార్పొరేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గం టీడీపీ యువ నాయకులు, దోసకాయపల్లి పీఏసీఎస్ ఛైర్మన్ సూదిన గంగాధర్, కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదేళ్ల బ్రహ్మయ్య చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

## రంపచోడవరం జిల్లాకు కారం తమన్న దొర పేరు పెట్టాలి



* ఆదివాసి మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు డిమాండ్
* జైపాల్ సింగ్ ముండాకు ఘన నివాళులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 3:** భారత రాజ్యాంగ సభ సభ్యులు జైపాల్ సింగ్ ముండా 123 వ జయంతి జనవరి 3 నుండి జనవరి 26న రిపబ్లిక్ డే వరకు నిర్వహిస్తున్న ఆదివాసీల హక్కుల ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్యనారాయణ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఆదివాసీ మహాసభ ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయనకు నివాళులర్పించిన అనంతరం చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సూర్యనారాయణ మాట్లాడుతూ రంపచోడవరం జిల్లాకు బ్రిటిష్ వారిపై అలుపెరగని పోరాటం చేసిన తొలి గిరిజన వీరుడు, స్వాతంత్ర్య సమరయోధులు కారం తమ్మన్నదొర పేరు పెట్టాలని జనవరి 5న జరిగే గ్రామ సభలలో తీర్మానించాలని విజ్ఞప్తి చేశారు. . కేంద్ర ప్రభుత్వం తమన్న దొర త్యాగాన్ని గుర్తించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావేత్తగా, , ఉద్యమకారునిగా, భారత రాజ్యాంగసభ లో సభ్యునిగా జీవితాంతం ఆదివాసీల హక్కులకోసం పోరాడి వారి హక్కులు భారత రాజ్యాంగంలో చేర్పించిన , ఆదివాసీ మహాసభ వ్యవస్థాపకులు జైపాల్ సింగ్ ముండా అని కొనియాడారు. రంపచోడవరం జిల్లాకు కారం తమ్మన్నదొర పేరు పెట్టడం సమంజసమని పోలవరం ప్రాజెక్టు గిరిజనులకు తీరని శాపంగా మారిందన్నారు. గిరిజనులకు నష్టం కలిగించిన ప్రాజెక్టు పేరును గిరిజన జిల్లాకు పెట్టడం సమంజసం కాదన్నారు. జి.వో.3కు చట్ట బద్ధత కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి 100శాతం ఉద్యోగాలు షెడ్యూల్డు ప్రాంతంలో ఆదివాసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్వాశితుల కు కొత్త భూసేకరణ చట్టాన్ని, పెసా చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని, నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరంతరం ఆదివాసీల హక్కుల కోసం పనిచేస్తున్న న్యాయవాది, ఐలాజ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి.యస్. అజయ్ కుమార్ పై అనకాపల్లి జిల్లా పోలీసులు పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం జిల్లాకు చెందిన అరగంటి నాగిరెడ్డి, కారం శ్రీనివాస్ దొర, ముర్ల నాగమణి, నడిపుడి గాంధీరెడ్డి, అందాల పోసమ్మ, మడకం సంకురమ్మ, పూనెం బాబూరావు, ఏలూరు జిల్లా నుండి కారుకొండ అబ్బాయిరెడ్డి, సరియం విజయరత్నకుమారి, గిన్నెపల్లి వెంకట రెడ్డి, వేట్ల ముత్యాలరెడ్డి, కాకినాడ జిల్లా నుండి జర్తా సరస్వతి, జీడెం నాగేశ్వరరావు, జర్తా బాలరాజు, ఆవూరి అప్పారావు, లోతా వెంకటరమణ ఆదివాసీ జేఏసీ కన్వీనర్ తెల్లం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ కి వైసీపీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన ఘనంగా నివాళి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 3:** తూర్పుగోదావరి జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సావిత్రి భాయ్ జయంతి సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివ్వాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు,గొప్ప సంఘ సంస్కర్త,రచయిత్రి,స్ఫూర్తి ప్రదాత మహిళలు చదువు కోసం ఎనలేని కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నమస్సుమాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలీ,చోళ్ళంగి సత్యగిరి,చాప రాజా,ఆచంట కళ్యాణ్,పరిమళ నాని,ఎండీ మౌలాలి,హమీద్ బాషా,షట్టర్ బాషా,ఇబ్రహీం బాషా, షేక్ నిజాం,దాసరి ధర్మ,షేక్ అస్లాం,వల్లి బాషా,దమ్మిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిర్ల జగ్గరెడ్డిపై చర్యలు తీసుకోవాలి



కాపు శ్రీకృష్ణదేవరాయ యువజన సంఘం ఫిర్యాదు

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 3:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గరెడ్డి కాపుల పట్ల వివక్షతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆత్రేయపురం మండలం శ్రీకృష్ణదేవరాయల కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ వద్ద సంఘ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గాన్ని అవమానించే విధంగా చిర్ల జగ్గరెడ్డి వ్యాఖ్యలు, ప్రవర్తన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాపులను తొక్కే ధోరణితో వ్యవహరించడం అన్యాయమని పేర్కొన్నారు. ఇలాంటి వివక్షాత్మక చర్యలను వెంటనే నిలిపివేయాలని, చిర్ల జగ్గరెడ్డిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాపులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మద్దూరి సుబ్బారావు,కాయల జగన్నాథం, మెర్ల రాము, తోట రజిని, పెండేం వెంకన్న,ఎపుగంటి సుబ్బారావు, బోడపాటి సుబ్బ రాయుడు, పంచదార నాగరాజు, ఎరు బండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి బట్టీ పై ప్రత్తిపాడు పోలీసులు దాడులు.

* 60, లీటర్ల నాటు సారాయి స్వాధీనం,3000 లీటర్ల బెల్లపుఊట ధ్వంసం.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 3:**కాకినాడ జిల్లా ప్రతిపాడు మండలం చింతలూరు గ్రామశివారున నాటుసారా స్థావరం పై మెరుపు దాడి చేసినట్టు ప్రత్తిపాడు సీఐ, బి సూర్యఅప్పారావు,ఎస్సై లక్ష్మీకాంతం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు,
తమ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించి
సంఘటన స్థలములో సారా కాస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడమే కాకుండా,
వారి వద్ద నుండి 60 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని,నాటు సారాయి కాసేందుకు ఉపయోగించే 3000 లీటర్లు బెల్లపు ఊటను, నాటుసారాని తయారు చేయడానికి ఉపయోగించే సామాగ్రిని ధ్వంసం చేయడం జరిగిందన్నారు.
అదుపులోకి తీసుకున్న ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ, బి సూర్య అప్పారావు, ఎస్సై, లక్ష్మి కాంతం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
ప్రత్తిపాడు మండలంలో ఎక్కడైనా నాటుసారా కాసినా, రవాణా చేసినా అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడుతున్న వారి సమాచారం తెలిపేందుకు ఈ క్రింది నెంబర్లు 9440796570,ఎస్సై 9440796530,సీఐ లకు తెలియపరచాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## జగ్గంపేట గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు, నగదు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 3:** జగ్గంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ శివ, జగ్గంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాయతీ సిబ్బందికి నూతన సంవత్సరం, సంక్రాంతి పురస్కరించుకుని 40 మంది సిబ్బందికి నూతన వస్త్రాలు నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, వైసీపీ నాయకులు జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి హాజరై పంచాయతీ సిబ్బంది అందరికీ నూతన వస్త్రాలు, ఒక్కొక్కరికి రూ.600 చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయి సాయి, పీలా మహేష్, నలమాటి ఆనంద్, వైభోగుల కొండబాబు యాదవ్, సాంబత్తుల చంద్రశేఖర్, కోడూరి రమేష్, బండారు నాని, ముక్కాపాలు బాబు, చేలికాని హరిగోపాల్, మొరుకుర్తి రాజు, వాకారెడ్డి, జగ్గంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.


## జగ్గంపేట గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు, నగదు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 3:** జగ్గంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ శివ, జగ్గంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాయతీ సిబ్బందికి నూతన సంవత్సరం, సంక్రాంతి పురస్కరించుకుని 40 మంది సిబ్బందికి నూతన వస్త్రాలు నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, వైసీపీ నాయకులు జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి హాజరై పంచాయతీ సిబ్బంది అందరికీ నూతన వస్త్రాలు, ఒక్కొక్కరికి రూ.600 చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయి సాయి, పీలా మహేష్, నలమాటి ఆనంద్, వైభోగుల కొండబాబు యాదవ్, సాంబత్తుల చంద్రశేఖర్, కోడూరి రమేష్, బండారు నాని, ముక్కాపాలు బాబు, చేలికాని హరిగోపాల్, మొరుకుర్తి రాజు, వాకారెడ్డి, జగ్గంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.


## గ్రంథాలయాలకు సెస్ బకాయిలు చెల్లించాలి



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 3 :** గ్రంథాలయాల అభివృద్ధికి పంచాయతీలు సహకరించాలని, వాటి నుంచి రావాల్సిన సెస్ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని పెద్దాపురం ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అన్నారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రంథాలయాధికారి పాల్గొని కార్యాలయ పరిపాలనాధికారి ఎం. సత్యనారాయణమూర్తికి డీసీబీ స్టేట్ మెంట్ అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధి, పర్యవేక్షణ, వసతుల కల్పనకు గ్రామ పంచాయతీల నుంచి వచ్చే సెస్ ఎంతో కీలకమని, సెస్ బకాయిలు వసూళ్లపై అధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు.

# హిందూ ధర్మ రక్షణ మన బాధ్యత సత్యానందగిరి స్వామి పిలుపు



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి:3:**కాట్రేనికోన మండలం చిర్ర యానం గ్రామంలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరిగినది ఈ సమ్మేళనంలో విశిష్ట అతిథిగా పేరవరం శ్రీ సద్గురు శ్రీకృష్ణ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సత్యానందగిరి స్వామీజీ వారు ధర్మాన్ని ఆచరిస్తూ ధర్మాన్ని రక్షించినప్పుడే మనమందరము సురక్షితంగా ఉంటాము మన దేశం బాగుంటుంది దేశ సరిహద్దుల్లో జవానులు దేశాన్ని రక్షిస్తుంటే మనం ఈ ధర్మాన్ని రక్షించుకోవాలి అప్పుడే దేశం సురక్షితంగా ఉంటుంది తీర ప్రాంతాలలో అన్యమతస్తులు మతమార్పిడికి ఎక్కువ ప్రయత్నాలు చేస్తున్నారు వారిని అడ్డుకొని మన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు ముమ్మిడివరం సంఘచాలక్ పి.కృష్ణమరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి భూమిని కాపాడుకోవాలి అన్నారు సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ కనకారావు మాట్లాడుతూ కుటుంబ విలువలు కాపాడుకుంటూ మన పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలు అలవరుస్తూ చదువుతోపాటు భగవద్గీత రామాయణం మొదలగు గ్రంథాలను చదవడం వారికి అలవాటు చేయాలన్నారు సమాజంలో సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా గతంలో దేవాలయాలు నిర్మించి దేవాలయ కేంద్రముగా అనేక ధార్మిక కార్యక్రమాలు చేస్తూ అందరిని మమేకం చేయడం జరుగుతుందన్నారు సంస్థ నిర్మించిన దేవాలయ కేంద్రముగా బాల వికాస్ కేంద్రాలను ప్రారంభించి పిల్లలకు చదువుతోపాటు సంస్కారాలు ఆచారాలు ఆధ్యాత్మిక విషయాలను వారికి అలవాటు చేయడం జరుగుతుందన్నారు బాల వికాస్ విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శన అద్భుతంగా ఉందని ఆధ్యాత్మిక సేవకులు గ్రంధి నానాజీ అన్నారు గ్రామ సర్పంచ్ ఓలేటి మంగాదేవి నాగేశ్వరరావు మాట్లాడుతూ మారుమూల తీర ప్రాంత గ్రామాలకు కూడా స్వామీజీని తీసుకొచ్చి హిందుత్వం గురించి చక్కగా తెలియజేసిన స్వామీజీకి ఆర్ఎస్ఎస్ వారికి మరియు ఎస్ ఎస్ ఎఫ్ ధార్మిక సమితి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగాని నరసింహా మూర్తి గ్రామ పెద్దలు అంగాన్ని కామేశ్వరరావు పాలపు నాగేశ్వరరావు తాడి మహేష్ అర్ధాన్ని సత్యం అంకాని శ్రీను సంఘాని అన్నవరం కోలామీరయ్య మల్లాడి మహాలక్ష్మి పాలెపు ధనలక్ష్మిపతిరావు ప్రసంగి వెంకట్రావు పాలెపుశ్రీరాములు, కృష్ణ సంఘాన్ని ధన కుమారి కాలాడి దేవి కర్రి సత్యవతి పాలెపు లక్ష్మీనారాయణ అంగాని రామలక్ష్మి నాగిడి మంగాదేవి ఏలూరి రాంబాబు మట్ట సూరిబాబు గుత్తుల భైరవమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆదర్శం సావిత్రిబాయి పూలే



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 3:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని మహిళల విద్యకు, ముఖ్యంగా బాలికల విద్యకు ఆమె జీవితాంతం అంకితమయ్యారు. కుల వివక్ష, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సామాజిక సంస్కర్తగా గుర్తింపు పొందారు. మహిళలు స్వావలంబన సాధించాలంటే విద్యే ప్రధాన ఆయుధం అని ఆమె నమ్మారు అని ఆమె జీవితం నేటి మహిళలకు ప్రేరణగా, ఆదర్శంగా నిలుస్తోందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.సత్యలత, కళాశాల ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.వి. సత్యా నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు వైసీపీ కార్యకర్తలు అధైర్య పడవద్దు.

* ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 3:** కూటమి ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు.
ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన దళిత వైసిపి కార్యకర్త తిరగటి రాజాను పోలీసులు అక్రమంగా బైండోవర్ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ కి పిలిపించి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ముద్రగడ గిరిబాబు శనివారం రాజా ఇంటికి వెళ్లి పరామర్శించడమే కాకుండా, జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.కూటమి ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు భయపడవద్దని వైసీపీ కార్యకర్తలకు పార్టీ అండతోపాటు, ముద్రగడ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అండ చూసుకొని ఇలాంటి వారిని భయపెట్టడం ఎంతవరకు సమంజసం అని పోలీసులను ప్రశ్నించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, పోలీసులు ఒకరి పక్షానే ఉండకూడదని హితవు పలికారు.రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని పోలీసులు గుర్తించుకోవాలని గిరిబాబు అన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇలాంటి విషయాలకు అధైర్య పడవద్దని మీ వెనక నేనుంటానని ఇలాంటి విషయాలు ఏం జరిగినా నా దృష్టికి తీసుకురావాలని గిరిబాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిరిబాబు వెంట ప్రత్తిపాడు మండలం వైసిపి అధ్యక్షులు రామిశెట్టి నాని,వైసిపి నాయకులు కొప్పన వెంకన్నబాబు, గిడుతూరి శ్రీరామ్, చెవల అర్జునుడు, షేక్ ఇస్మాయిల్, గొల్లపల్లి దొరబాబు, రామిశెట్టి దొరబాబు, గొనగాల అప్పలరాజు, రాసంశెట్టి రంగా, పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు

## కూనవరం సిహెచ్ లో అరుదైన సర్క్యూ మసిసన్ ఆపరేషన్



**-జనరల్ సర్జన్ డా కె మహేష్ బాబు**

**కూనవరం,పెన్ పవర్,జనవరి 3.**ప్రాణ ప్రాయస్థితిలో ఉన్న కూనరాపు రంగారావు కు కూనవరం సిహెచ్ సీ లో ఎమర్జెన్సీ ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది.కూనవరం గ్రామానికి చెందిన కూనారాపు రంగారావు కు మూత్ర ద్వారం ఆకస్మికంగా మూసుకుపోవడంతో కుటుంబ సభ్యులు గమనించి కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారు.హాస్పిటల్ సూపరింటెండెంట్ జనరల్ సర్జన్ డా కె మహేష్ బాబు పేషెంట్ పరిస్థితి చూసి వెంటనే ఆపరేషన్ చేయాలని లేకపోతే ప్రాణానికే ప్రమాదమని తెలిపారు.వెంటనే ఆసుపత్రి లో రంగారావు కు ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడారు.ఇలాంటి కేసులు అరుదుగా జరుగుతాయని ఎమర్జెన్సీ సర్క్యూమసిషన్ కేసు అంటారని తెలిపారు.రంగారావుకు డా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆపరేషన్ చేశామని డాక్టర్ మహేష్ తెలిపారు.

## మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 03:** మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర గురించి వివరించారు. మందుగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులందరి నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలపరిషత్ కార్యాలయం లో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పిడిఓ బి. మమత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో జాతీయ స్థాయి "ప్రో-కార్ట్ రేసింగ్" సీజన్-6 పోటీలు



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 3**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో ఈనెల5 వ తేదీ నుండి 8 తేదీ వరకు నాలుగు రోజుల పాటు జాతీయ స్థాయి "ప్రో -కార్ట్ రేసింగ్" సీజన్-6(ఎండ్యూరెన్స్ ఛాంపియన్ షిప్ -2026) పోటీలను నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆదిత్య యూనివర్సిటీ లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో సతీష్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం ఉదయం10 గంటల కు కార్యక్రమాలను ముఖ్య అతిథులు విచ్చేసి ప్రారంభిస్తారని తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఐదు సీజన్ లను విజయవంతంగా నిర్వహించామని,ఎటువంటి పొరపాట్లకు తావీయకుండా ఈ సీజన్-6 మరింత ఉత్సాహంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,వెహికల్ డిజైన్,పిక్-అప్,బ్రేక్,లోడ్,స్పీడ్ తదితర విభాగాలలో పరీక్షించి విజేతలను పాయింట్ల ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని ఫైనల్ రేసింగ్ 8 వ తేదీ జరుగుతుందని విజేతలకు జ్ఞాపిక,ప్రశంసా పత్రం,నగదు పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో వైస్ ఛాన్సలర్ ప్రో. బి. శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సలర్స్ డా. ఎస్. రమాశ్రీ, డా. ఏ.రమేష్, డా. రవి తంగజన్ డా. ఆదిరెడ్డి రమేష్, కార్యక్రమం కో.ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ 17 వ విడత సామాజిక తనిఖీ




**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 03:**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబందించి 2024-25 వ ఆర్దిక సంవత్సరం నందు చేసిన పనులకు గాను 17 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించడం జరిగినది. మండల పరిషత్ అద్యక్షులు దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయ నందు జరిగింది. పథక సంచాలకులు డ్వామా ప్రాజెక్టు అధికారి ఎస్. మధుసూదన ముఖ్య అతిదిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి బి. మమత ఆధ్వర్యం లో ప్రజా వేదిక నిర్వహించారు. . ఈ సామాజిక తనిఖీ నందు మొత్తం ఖర్చు వేతనాలు రూ. 9,14,36,600/- మెటీరియల్ రూ. 3,05,24,449/- మొత్తం రూ. 12,19,76,585/- ఖర్చు అయిన మొత్తమునకు సామాజిక తనిఖీ చేయుట జరిగినది. ఈ ఆడిట్ నందు ఫైన్ ల రూపంలో రూ. వెయ్యి రూపాలు రికవరీ రూపంలో రూ. 3లక్షల 32 వేల 129 లు వేయడం జరిగినది. మొసలపల్లి ఎఫ్ఏ పై వచ్చిన అభియోగాలపై ఏపిడి ఎంక్వయిరీ వేయడం అన్నారు. ఈ కార్యక్రమానికి ఎ. పి. స్టేట్ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, ఎ. పి. స్టేట్ ఇండస్ట్రిస్ బోర్డు డైరెక్టర్ మట్టపర్తి బాల భారతి, అంబుడ్స్ మెన్ అడపా వెంకట శ్రీనివాసరావు , అసిస్టెంట్ విజిలెన్స్ అదికపాల్గొన్నారు. కె. సత్యనారాయణ, వైస్ ఎం. పి. పి. నేతల నాగరాజు. మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, సామాజిక తనిఖీ ఎస్. ఆర్.పి పి. వెంకటేశ్వరరావు గారు, ఎ. పి. ఓ అడపా శ్రీ వెంకట కృష్ణ, జె. ఇ పేరాబత్తుల వెంకటేశ్వరరావు గారు మరియు సిబ్బంది .

# పీఎంఎంఎస్వై పథకం ద్వారా మత్స్యకారులకు ఇంజన్ల పంపిణీ

**చొల్లంగిలో 8 మంది హోప్ ఐలాండ్ మత్స్యకారులకు సబ్సిడీపై అందజేసిన ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు**

**కాకినాడ/తాళ్ళరేవు, పెన్ పవర్, జనవరి 03:** మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ప్రభుత్వ విప్,ముమ్మడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో శనివారం తాళ్ళరేవు మండలం చొల్లంగి గ్రామంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్వై) పథకం కింద హోప్ ఐలాండ్‌కు చెందిన 8 మంది మత్స్యకారులకు సముద్ర వేట బోట్లకు అవసరమైన ఇంజన్లను సబ్సిడీపై ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ, హోప్ ఐలాండ్‌లో మిగిలిన మత్స్యకారులకు కూడా త్వరలోనే ఇంజన్లను రాయితీపై అందజేయడం జరుగుతుంద న్నారు. అలాగే ఈ ప్రాంత మత్స్యకారులకు త్రాగునీరు, విద్యుత్‌తో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మత్స్యకారులకు మరిన్ని ఉపయోగకరమైన పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా తాళ్ళరేవు మండలంలో సముద్ర చేపల వేటలో ఉపయోగించే బోట్లకు ఇంజన్లను మత్స్యకారు లకు సబ్సిడీపై అందించామని తెలిపారు. ఒక్కో ఇంజన్ యూనిట్ విలువ రూ. 83,300 కాగా, ఇందులో 40 శాతం మొత్తాన్ని లబ్ధిదారులకు సబ్సిడీగా ప్రభుత్వం అందిస్తోంద న్నారు. మత్స్యకారులకు వలలు, బోట్లు, ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలు కూడా అందించనున్నట్లు వివరించారు. అలాగే చొల్లంగి గ్రామంలో ఆక్వా పార్కు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రణాళికను సమర్పించామని, జిల్లాలో ఆక్వా పార్కు ఏర్పాటు జరిగితే కాకినాడ జిల్లా ఆక్వా రంగంలో మరింత ప్రగతి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళరేవు మత్స్యశాఖ సహాయ సంచాలకులు శ్రీమతి ఎం. లావణ్య, తాళ్ళరేవు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వి. అనురాధ దేవి, ఇతర సిబ్బంది, హోప్ ఐలాండ్ మత్స్య సహకార సంఘ సభ్యులు మచ్చ భాగరాజు, మల్లాడి శ్రీను, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అడ్డతీగల కేంద్రంగా ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలి.

- **జిల్లా అధ్యక్షులు తీగల.బాబురావు..**



**అడ్డతీగల, పెన్ పవర్,జనవరి03:** పరిపాలన సులభంగా కొనసాగటానికి ప్రజా సమస్యలు వేగంగా పరిష్కారం జరగటానికి, ప్రజలకు వీలుగా ఉండేందుకు అడ్డతీగల, వై రామవరం, రాజవొమ్మంగి మండలాలను కలుపుకుని, అడ్డతీగల కేంద్రంగా ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని "ఆదివాసీ సంక్షేమ పరిషత్ " పోలవరం జిల్లా అధ్యక్షులు తీగల. బాబురావు అన్నారు . అలాగే అడ్డతీగల డివిజన్ కి ఒక ఐ.టి. డి ఏ, ఒక సబ్ కలెక్టర్ కార్యాలయం, ఒక ఎస్.డి. సి కార్యాలయం కూడా ఏర్పాటు చేయాలని, తద్వారా ఏజెన్సీ చట్టాలు సక్రమంగా అమలుకు అవకాశం ఉంటుందని, అధికారులు ప్రజాప్రతినిధులు దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ తరుపున, అడ్డతీగల డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తీగల. బాబురావు అన్నారు.

## అడ్డతీగల సీఐ బి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు సైకిల్ ర్యాలీ...



**అడ్డతీగల,పెన్ పవర్, జనవరి03:** శనివారం అడ్డతీగల సిఐ బి.నరసింహమూర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్ నుండి అడ్డతీగల సర్కిల్ పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం సీఐ నరసింహమూర్తి మాట్లాడుతూ యువత గంజాయి, సారాయి, వంటి వాటికి జోలికి పోవద్దని సిఐ అన్నారు. ఎవరైనా గంజాయి పండించడం రవాణా చేయడం,సారాబట్టీలు నిర్వహించడం,సారాయి అమ్మడం వంటి కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నపాటి నిర్లక్ష్యం ప్రాణాలు తీస్తుందని ఈ విషయాన్ని యువత గుర్తుంచుకోవాలని సీఐ నరసింహమూర్తి అన్నారు. అంతేకాకుండా వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల, వై. రామవరం,గంగవరం, డి. కొత్తూరు పోలీస్ స్టేషన్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

## అడ్డతీగల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం..




**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి 03:** అడ్డతీగల మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ అనంత. ఉదయ భాస్కర్ శనివారం పాల్గొన్నారు. పంచాయతీ స్థాయిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కీలక సూచనలు చేశారు. గ్రామాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించకూడదని, అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించాలని సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలకుసూచించారు. ప్రజలకు అత్యవసరమైన త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలఏర్పాటువంటిపనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే మండల వ్యాప్తంగా అత్యవసర పనులను గుర్తించి, వాటిని కాలపరిమితిలో పూర్తి చేసే దిశగా స్పష్టమైన కార్యాచరణ చేపట్టాలని మండల ఎంపీపీ, ఎంపీడీఓలకు సూచించారు.
గ్రామాభివృద్ధిలో సమన్వయం కీలకమని, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ పాలన సాగాలని ఎమ్మెల్సీ అనంత. ఉదయభాస్కర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు,అడ్డతీగల తాసిల్దార్ దొరకయ్య అన్ని శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాల్లో ఫ్లెక్సీల ప్రదర్శనకు ప్రొటోకాల్ తప్పనిసరి

- **నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
- **జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు**



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 3:** ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సందర్భంగా ప్రదర్శించే ఫోటో ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సామగ్రిలో ప్రొటోకాల్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన తహసీల్దార్లు,ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు,వీఆర్వోలు తదితరులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శుక్రవారం పిఠాపురం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో ప్రొటోకాల్ సక్రమంగా అమలు కాలేదన్న అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ప్రజాప్రతినిధులకు పాటించవలసిన ప్రొటోకాల్ మర్యాదలకు సంబంధించిన ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అధికారులు తూచ తప్పకుండా అమలు చేయాలని డీఆర్ఓ ఆదేశించారు. ప్రొటోకాల్ అమలు పర్యవేక్షణ కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక సెక్షన్ ఉందని, ఫ్లెక్సీలు లేదా ఇతర ప్రదర్శన అంశాలను ఏర్పాటు చేసే ముందు తప్పనిసరిగా సంబంధిత సెక్షన్ పరిశీలన,క్లియరెన్స్ పొందాలని సూచించారు. ప్రొటోకాల్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల అవాంఛిత వివాదాలు, ఉద్రిక్తతలకు దారితీసినట్లయితే బాధ్యులపై తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్ఓ జె. వెంకట్రావు హెచ్చరించారు.

## బీసీలకు రక్షణ చట్టం అమలుపై బీసీ చైతన్య వేదిక హర్షం



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 03:** బీసీలకు రావాల్సిన హక్కులపై బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో పోరాటం చేయడంతో కూటమి ప్రభుత్వం బీసీలకు రక్షణ చట్టాన్ని అమలు చేసిందని బీసి నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిసి చైతన్య వేదిక అధ్యక్షులు మట్టపర్తి చంద్రశేఖర్ ,
జాతీయ అధ్యక్షులు వీరవిల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టపర్తి సూర్యచంద్రరావు,
రాష్ట్ర లీగల్ సెల్ బొంతు గౌరీ శంకర్, కొత్తపేట నాయకులు కముజువెంకటేశ్వరరావు, దూనబోయిన పల్లంరాజు, రాయుడు లక్ష్మణ్ చొల్లంగి వెంకటరమణ, కుడుపూడి సామ్రాట్ తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

## ర్యాలి, పురాతమైన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ సన్నిధిలో శనివారం



**పెన్ పవర్ జనవరి 3:** శివ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కేశవ స్వామి ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. ఈ పర్వదిన సందర్భంగా స్వామి వారి ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) బి. వెంకటరమణమూర్తి ఆలయ సిబ్బంది, సేవకులకు స్వామివారి చిత్రపటాలను అందజేశారు. నూతన సంవత్సరం ఆరంభంలో ఈ కార్యక్రమం నిర్వహించడం శుభప్రదమని ఆయన పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి, నిత్య పూజలు, ఉత్సవాల నిర్వహణలో సిబ్బంది, సేవకుల సేవలు అమూల్యమని ఈవో కొనియాడారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, స్వామివారి అనుగ్రహంతో నూతన సంవత్సరంలో భక్తులందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. శివ ముక్కోటి ఏకాదశి వంటి పవిత్ర దినాల్లో భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని తెలిపారు. దర్శన, ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టామని వివరించారు.
భక్తులు స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందం పొందామని తెలిపారు. ఆలయంలో శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో పర్వదినం ముగిసిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

## సైబర్ నేరాల నివారణ పై ఆర్టీసీ కాంప్లెక్స్ లో అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 3:** సైబర్ నేరాల నివారణపై శనివారం జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లో జగ్గంపేట సిఐ వైఆర్ కే శ్రీనివాస్ అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు బ్రో, గంజాయి వద్దు చదువే ముద్దు, మత్తు పానీయాలు పదార్థాలు జోలికి పోవద్దు, ఓ యువతి లవ్ ట్రాప్ లో పడి మోసపోవద్దు, శక్తి యాప్ ఉపయోగం, సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మి డబ్బులు పంపవద్దు అనే నినాదాలతో ఆర్టీసీ బస్సు లోపల స్టిక్కర్లు అతికించారు. కాంప్లెక్స్ లో వేచి ఉన్న ప్రయాణికులకు పలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన పోతుల వెంకన్న చౌదరి (మోహనరావు)



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,3:** గండేపల్లి మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన పోతుల వెంకన్న చౌదరి (మోహన్ రావు) మరియు గుంటూరు జిల్లా తాడేపల్లి లోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, డైరెక్టర్ గా 14 మంది ప్రమాణ స్వీకారం చేశారు. కాకినాడ జిల్లా నుండి జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామానికి చెందిన గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల వెంకన్న చౌదరి (మోహనరావు) కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పోతుల మోహనరావు కు శుభాకాంక్షలు తెలియజేశారు. మోహన రావు ఎమ్మెల్యే జ్యోతుల కు కృతజ్ఞతలు తెలియజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మోహన రావు మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా అంతఃకరణ శుద్ధితో పనిచేసి కమ్మ కులంలో గల పేదల చదువులకు వారి సంక్షేమ అభివృద్ధికి చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరితో కలిసికృషి చేస్తానని నాపై నమ్మకంతో నాకు ఈ పదవి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, టిడిపి ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు నారా లోకేష్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం నుంచి 30 కార్లలో మోహన్ రావు స్నేహితులు, సన్నిహితులు, అభిమానులు, గండేపల్లి మండలం నుంచి కూటమి నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి విజయవాడ వెళ్లారు.

## భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



**ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అయినవిల్లి సత్తిబాబు గౌడ్,**

**ఆలమూరు పెన్ పవర్ జనవరి 3:** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జొన్నాడ గ్రామంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీభాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళా విద్య, సామాజిక సమానత్వం, సాధికారతపై స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు పసుపులేటి మహాలక్ష్మి, ఆలమూరు మండల అధ్యక్షులు సుంకర శ్రీరాములు హాజరయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి స్వామి నాయుడు, కట్ట ప్రసాద్, మిద్దె పురుషోత్తం, రమణ బాబు, కర్రీ గంగి రెడ్డి, ఎం.వి. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సావిత్రీభాయి పూలే గారు భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని కొనియాడారు. అమ్మాయిలకు చదువు అవసరం లేదని సమాజం భావించిన కాలంలో అవమానాలు, రాళ్ల దాడులు ఎదుర్కొంటూ కూడా విద్యా జ్యోతిని వెలిగించారని గుర్తు చేశారు. చదువు లేకపోతే సమానత్వం సాధ్యం కాదని నమ్మి, భర్త జ్యోతిరావు పూలే గారితో కలిసి బాలికల కోసం పాఠశాలలు స్థాపించి, మహిళలు, బీసీలు, దళితులు గౌరవంగా జీవించేందుకు మార్గం చూపారని వివరించారు. సావిత్రీభాయి పూలే గారు కేవలం ఉపాధ్యాయురాలు మాత్రమే కాదుఆమె ఒక మహిళా శక్తి, ఒక ఉద్యమమని పేర్కొన్నారు. సావిత్రీభాయి పూలే గారి ఆశయాలకు అనుగుణంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా శాసనసభలు, పార్లమెంట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి రాజకీయ భాగస్వామ్యానికి బలం చేకూర్చిందన్నారు.
అలాగే ఉజ్వల యోజన, సుకన్య సమృద్ధి యోజన, ముద్రా యోజన, లఖ్పతి దీదీ పథకం వంటి కార్యక్రమాల ద్వారా కోట్లాది మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారని చెప్పారు. గ్రామీణ మహిళలకు డ్వాక్రా రుణాలు, స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీ రుణాలు, డ్రోన్ వ్యవసాయం వంటి సదుపాయాలతో ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నారని వివరించారు. ఈ రోజు మహిళ చదువుకుంటే, సంపాదిస్తే, నాయకత్వం వహిస్తేఅదే సావిత్రీభాయి పూలే గారికి నిజమైన నివాళి అవుతుందని వక్తలు పేర్కొన్నారు.
కార్యక్రమం సందర్భంగా సమాజ సేవలో విశేషంగా కృషి చేసిన ఇద్దరు మహిళాఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం మహిళా విద్యా ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తూ, యువతకు ప్రేరణగా నిలిచింది

## అన్నదానం, వస్త్ర దానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 03.** తాడేపల్లిగూడెం రూరల్ మండలం పుల్లయ్య గూడెం గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కీర్తిశేషులు అడపా నరసింహారావు గారి ధర్మపత్ని శ్రీమతి అడపా సత్యవతి ఆధ్వర్యంలో భారీ అన్నదానం మరియు వస్త్ర దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్న పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఆదిత్య యూనివర్సిటీలో విజ్ఞానదాయకంగా ముగిసిన గెస్ట్ లెక్చర్ కార్యక్రమం



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 3:**గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో, "ఏఐ డ్రివెన్ ఇన్నోవేషన్ అండ్ ఎంట్రెప్రెన్యూర్షిప్ ట్రాన్స్ఫార్మింగ్ ఐడియాస్ ఇంటూ రియాలిటీ విత్ ప్రాక్టికల్ జెనెరేటివ్ ఏఐ అప్లికేషన్స్ " అను అంశంపై గెస్ట్ లెక్చర్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంట్రెప్రెన్యూర్షిప్ -మార్క్రెప్రెన్యూర్ సంస్థ సీఈవో శ్రీహర్ష నల్లమిల్లి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఇ విభాగానికి చెందిన మూడవ సంవత్సరం విద్యార్థులు 120 మంది పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు ఏఐ అంశాలపై అవగాహనా కల్పించబడినదని ,తద్వారా విద్యార్థులు జెనరేటివ్ ూ× యొక్క మౌలిక సూత్రాలు, పని విధానం మరియు ప్రస్తుత ఉపయోగాలను స్పష్టంగా అర్థం చేసుకోగలరని,ఏఐ టూల్స్‌ను ఉపయోగించి సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, నిర్ణయ సామర్థ్యాలు పెంపొందించుకుంటారని, భవిష్యత్‌లో ఏఐ ఆధారిత కెరీర్లు మరియు వ్యాపార అవకాశాలు ఏవిధంగా ఉంటాయో అవగాహన పొందుతారని సి.ఎస్.ఇ విభాగాధిపతి డా. టి. సుధారాణి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-చాన్సెలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్-చాన్సెలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్-చాన్సెలర్ (అకాడమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, ప్రో వైస్-చాన్సెలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డా. ఎం.వి. రాజేష్, కోఆర్డినేటర్లు డా . వి వి. కామేష్ , శ్రీ జి. ఉమా మహేష్ మరియు సి.ఎస్.ఇ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్ లో ఘనంగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

- విజయాలే లక్ష్యంగా విద్యార్థులు వ్యూహాలకు పదును పెట్టాలి
- ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, ఎన్.వి.రమణారావు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 03.**

విజయాలే లక్ష్యంగా విద్యార్థులు వ్యూహాలకు పదును పెట్టాలని ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్),

ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ ఐ సి) సంయుక్త ఆధ్వర్యంలో, ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ (విశాఖపట్నం) సహకారంతో, ఏపీ ఎంఎస్ఎంఈ డీసి -ఆర్ఏఎంపి పథకం కింద ఈ నెల 20వ తేదీ నుంచి 20 రోజులపాటు నిర్వహించనున్న

ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కమ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (వ్యాపార స్థాపన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం) పోస్టర్ ను ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ విద్యార్థులు సృజనశీల వ్యాపార ఆలోచనలకు ఆకృతినిస్తే అంకుర పరిశ్రమలు రూపుదిద్దుకుంటాయని చెప్పారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, ఉన్నత విద్యావంతులుగా ఎదగటానికి విద్యాలయాలు చక్కటి వేదికలన్నారు.

ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విభిన్న ఆలోచనలు, ప్రాజెక్టులతో ముందుకొచ్చే విద్యార్థులను సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని వివరించారు. ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ, కార్యక్రమం చైర్మన్ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చదిద్దడానికి ఇటువంటి శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. బీటెక్ మూడు, నాలుగో సంవత్సరం చదువుతున్న నిట్ విద్యార్దులతోపాటు ఇతర ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు కూడా ఈ.ఎస్.డి.పి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేస్తామని వివరించారు . ఈ కార్యక్రమానికి ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ శ్రీ ఫణీకృష్ణ కర్రి సమన్వయకర్తలుగా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ హిమబిందు, ఆచార్యులు డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కస్పా పెంటపాడు శ్రీశ్రీశ్రీ పెంట్లమ్మ అమ్మవారి ఆలయనికి 50116/- విరాళాని అందించిన అడపా సూర్య చంద్ర ప్రకాష్ రావు శ్రీమతి అడపా అన్నపూర్ణ దంపతులు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ జనవరి 03.**పెంటపాడు మండలం కస్పా పెంటపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పెంట్లమ్మ అమ్మవారి ఆలయంలో పుష్య మాసం పౌర్ణమి పురస్కరించుకుని అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి శ్రీ అడపా సూర్య చంద్ర ప్రకాష్ రావు శ్రీమతి అడపా అన్నపూర్ణ దంపతులు 50116/- విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడేపల్లిగూడెం వైయస్సార్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రైతు విభాగం అధ్యక్షులు శ్రీ వడ్డీ రఘురాం నాయుడు గారు విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ పీతల సత్యనారాయణ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు సతీష్, చైర్మన్ పంతం శేఖర్, గుండు బోగుల బలుసులు, వీర్ల గోవింద్ , గొర్రెల శ్రీను,అంజి రెడ్డి, మల్లెల ప్రసాద్, పంతం శివరామకృష్ణ, నరాలశెట్టి సంతోష్, చోడగిరి ఉమర్,కంబాల కొండయ్య, మేడపరెడ్డి బొమ్మి నాయుడు, దొడ్డిగర్ల చంద్రయ్య,ఆదిరెడ్డి శివ, అల్లాడి వెంకట్రావు, ముత్యాల పండు, మంచాల సత్తిబాబు,రావూరి రమణ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. అయితే జాగ్రత్త

**సీతానగరం, పెన్ పవర్, జనవరి 3:**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ నార్త్ జోన్ డిఎస్పి కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉత్తర్వుల మేరకు సీతానగరం ఎస్సై డి. రామ్ కుమార్ మండలంలోని బొబ్బిలంక మరియు పలు గ్రామాల్లో రాబోయే సంక్రాంతి పండుగ దృశ్య ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై డి. రామ్ కూమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులు ఉండడంతో చాలామంది ఊర్లకు వెళుతుంటారు ఇదే అదునగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊర్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా ఫోన్ నెంబర్ ను సంబంధిత పోలీస్ స్టేషన్లో అధికారులకు తెలపాలని దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊరెళ్ళిన వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగుపొరుగు వాళ్లకు చెప్పడం మంచిదని విలువైన వస్తువుల సమాచారాన్ని వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని ఇంట్లో బంగారం నగదు నగలు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం



ఉత్తమమని సూచించారు. మండల ప్రజలకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్, గ్రామ సచివాలయ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణదేవరాయల చిత్రపటాన్ని అవమానించారన్న ఆరోపణలు అసత్యమని



కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డి

**రావులపాలెం పెన్ పవర్ జనవరి 3:**రావులపాలెంలో ఇటీవల చోటుచేసుకున్న విగ్రహ ఘటనపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి స్పష్టీకరణ ఇచ్చారు. మహనీయుడు శ్రీ కృష్ణదేవరాయల వారి చిత్రపటాన్ని తాను అవమానించానన్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని ఆయన ఖండించారు. ఈ ఆరోపణలు నిరూపితమైతే ఎంతటి శిక్షకైనా సిద్ధమని స్పష్టం చేశారు.తాను మహనీయుల విగ్రహాలకు వ్యతిరేకం కాదని, కానీ ప్రమాదాలు జరిగే అవకాశమున్న ప్రాంతాల్లో ప్రతిష్ఠించడంపైనే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నానని చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగని, ట్రాఫిక్‌కు ఆటంకం లేని అనుకూలమైన స్థలంలో విగ్రహాన్ని ప్రతిష్టిస్తే పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఎంకేఆర్ జంక్షన్ వంటి ప్రమాదకర ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆ ప్రాంతంలో గతంలో ప్రాణనష్టం జరిగిందని, తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అదే రోడ్డుపై కళ్యాణ మండపాలు, పాఠశాలలు, ఆసుపత్రులు ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందన్నారు.

తాను గతంలో శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో కూడా సర్ ఆర్థర్ కాటన్, అల్లూరి సీతారామరాజు, జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్ అంబేద్కర్, హనుమాన్ వంటి మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపన అభ్యర్థనలను ప్రమాదకర ప్రాంతాల కారణంగా తిరస్కరించామని గుర్తు చేశారు. ఇది వ్యక్తులపై ద్వేషంతో కాదు, ప్రజల భద్రత కోసమే తీసుకున్న నిర్ణయమని తెలిపారు.

పంచాయతీ తీర్మానం, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి పూట అక్రమంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించడాన్ని తాము ఖండిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ప్రతిపక్షంపై రాజకీయంగా బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజలకు ఇబ్బంది కలగని, రోడ్డు భద్రతకు భంగం కలగని ప్రదేశంలో విగ్రహం ఏర్పాటు చేస్తే తన వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని చిర్ల జగ్గిరెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు.

## ఖరీఫ్ సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

- 52,891 రైతుల నుంచి రూ.604.60 కోట్ల విలువైన 2.67 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు
- జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 03:**ఖరీఫ్ 202526 సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా పౌర సరఫరాల సంస్థ ద్వారా జిల్లాలో 52,891 మంది రైతుల వద్ద నుంచి రూ.604.60 కోట్ల విలువైన 2,67,999 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు.శని వారం కాకినాడ కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లాస్థాయి ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఖరీఫ్ ధాన్యం సేకరణకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు రూ.599.76 కోట్లను 52,583 మంది రైతులకు చెల్లించామని తెలిపారు. వీటిలో 99 శాతం చెల్లింపులు 24 గంటల లోపే రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.రైతులకు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 8886903611 ను సంప్రదించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల మేరకు 24 గంటల లోపు నాణ్యతకు తగ్గ మద్దతు ధర రైతులకు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని



ఆదేశించారు.అలాగే రైస్ మిల్లర్లు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్ రైస్‌ను సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, కె. శ్రీరమణి,పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్,డీసీవో బి. శ్రీనివాసరెడ్డి, ఆర్టీవో మురళీకృష్ణ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సామర్లకోటలో నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

### పెదబ్రహ్మదేవంలో రైతులకు పాస్ పుస్తకాలు అందజేసిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ/సామర్లకోట, పెన్ పవర్, జనవరి 03:**సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణితో కలిసి హాజరై రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుల వద్ద ఉన్న పాత పట్టాదారు పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకుని, ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ, పెదబ్రహ్మదేవం గ్రామంలో మొత్తం 2,941 పట్టాదారు పాస్ పుస్తకాలకుగాను శనివారం 404 పాస్ పుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. సామర్లకోట మండలంలో మొత్తం 10,035 పట్టాదారు పాస్ పుస్తకాలకుగాను 811 పాస్ పుస్తకాలను మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తూ పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ పాలకుల ఫోటోలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని, వాటిలో జరిగిన తప్పులను సరిచేసి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులందరికీ అందజేస్తోందని జేసీ తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలలో చిన్నపాటి సవరణలు లేదా మార్పులు అవసరమైతే గ్రామ/వార్డు సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అలాగే పట్టాదారు పాస్ పుస్తకాలలో ఉన్న క్యూఆర్ కోడ్‌ల ప్రాముఖ్యతను వివరించిన జేసీ, వాటిని స్కాన్ చేస్తే పట్టాదారు వివరాలు, భూమి విస్తీర్ణం, స్కెచ్, రూట్ మ్యాప్‌తో పాటు శాటిలైట్ ఇమేజ్ కూడా వీక్షించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సామర్లకోట తహసీల్దారు కొవ్వూరి చంద్రశేఖర రెడ్డి,ఇతర రెవెన్యూ సిబ్బంది,గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్న అధికారులు ప్రజాప్రతినిధులు



**వై రామవరం, పెన్ పవర్, జనవరి 3 :** రెవెన్యూ సేవల్లో పారదర్శకతే ప్రామాణికంగానే పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల తాహసిల్దార్ పి. వేణుగోపాల్ అన్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కే.ఎర్రగొండ సచివాలయం పరిధిలో 57 మందికి పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు అయ్యాయని తాహసిల్దార్ తెలిపారు. ఏ విధమైన ఆటంకాలు లేకుండా శనివారం సాయంత్రం వరకు 40 మందికి పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.రామవరం వైస్ ఎంపీపీలు వలాల విశమ్మ, జోగి రెడ్డి, పంచాయతీ సర్పంచ్ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు క్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం :ఎమ్మెల్యే బోలిశెట్టి.



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, జనవరి 03.** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జగన్ ప్రభుత్వంలో రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆ ఇబ్బందులు అన్నిటిని తొలగించి రైతులకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెంటపాడు మండలం యానాలపల్లి గ్రామంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రైతుల భూమికి సంబంధించిన పట్టాదారు పుస్తకాలపై జగన్ ఫోటో ముద్రించి రైతులకు మనస్థాపన కలిగించారని అన్నారు. కోట్ల రూపాయలు ప్రజా ధనం వృధా చేసి వ్యక్తిగత ప్రచారం కోసం ప్రయత్నించారని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అన్నిటినీ నెరవేరుస్తామని అన్నారు. నియోజకవర్గంలో తాను చేసిన పాదయాత్ర సమయంలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమం అభివృద్ధి, కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైనా అవినీతి జరిగితే వెంటనే తనకు నేరుగా ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తున్నారని,వెలుగులు తీసుకొచ్చారని అన్నారు. ప్రతి గ్రామంలోనూ రోడ్లు, డ్రైన్లు తాగునీరు తదితర మౌలిక సౌకర్యాలు అన్నిటిని సమకూరుస్తామని తెలిపారు. ఇళ్ల పట్టాలు, పట్టాదారు పాస్ బుక్కులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, పెంటపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కొల్లా బాబి, పాటూరి రాంప్రసాద్ చౌదరి, ఎంపీపీ,కూటమి నాయకులు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## భట్టీశ్వర స్వామి అన్నాభిషేకానికి ఎమ్మెల్యే బండారు సత్యనందరావు.

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 03;**మండల కేంద్రమైన ఆలమూరులో అత్యంత పురాతన ఆలయంగా ప్రసిద్ధి చెందిన విక్రమభట్టీశ్వరస్వామి ఆలయాన్ని శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు.ధనుర్మాసం ఆరుద్ర దర్శనం సందర్భంగా నిర్వహిస్తున్న అన్నాభిషేకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారుకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కాళ్ళకూరి సూరిపండు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, తెదేపా మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావులకు తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ ఈదల రాంబాబు, సొసైటీ ప్రెసిడెంట్ వంటిపల్లి సతీష్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఈదల నల్ల బాబు,మాజీ జెడ్పిటిసి రామానుజుల శేషగిరిరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కేతా రాంబాబు, వంటపాటి అర్జున, నెల్లి చిన్న, అనుసూరి గోవిందు, గుత్తుల కిరణ్ లకు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# కోజెంట్ ఈ-సర్వీసెస్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఆదిత్య విద్యార్థుల ఘన విజయం

**132 మంది విద్యార్థులకు ఉద్యోగాలు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు**



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 03:** కాకినాడ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల విద్యార్థులు ప్రముఖ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కన్సల్టింగ్ సంస్థ కోజెంట్ ఈ-సర్వీసెస్ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో విశేష ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించారని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు.విద్య, క్రమశిక్షణ, నాణ్యమైన శిక్షణకు చిరునామాగా నిలుస్తున్న ఆదిత్య విద్యాసంస్థలు మరోసారి తమ అకడమిక్ ప్రతిభను చాటుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో బి.ఎస్.సి, బి.కామ్ కోర్సులకు చెందిన 132 మంది విద్యార్థులు ఎంపిక కావడం కళాశాల అకడమిక్ ప్రమాణాలకు నిదర్శనమన్నారు.విద్యార్థుల్లో టెక్నికల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఆదిత్య కళాశాలలు అందిస్తున్న శిక్షణే ఈ విజయానికి ప్రధాన కారణమని డాక్టర్ నాయుడు వివరించారు. డిగ్రీ సిలబస్‌తో పాటు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్, కంపెనీ బేస్డ్ ట్రైనింగ్, రెగ్యులర్ మాక్ ఇంటర్వ్యూలు, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ అందించడం వల్ల పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని తెలిపారు.విద్యార్థులను ఉద్యోగావకాశాలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయడమే లక్ష్యంగా కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కోజెంట్ ఈ-సర్వీసెస్ సంస్థ హెచ్.ఆర్. ప్రతినిధి తిరుమురగన్ మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీతో పాటు సంస్థలో వేగంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి.ఎస్.ఎన్. కుమార్, ప్లేస్‌మెంట్ కో-ఆర్డినేటర్లు ఎల్. దివాకర రావు, కిషోర్ కుమార్, కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించి వారి భవిష్యత్ కెరీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 3 :** రెవెన్యూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి అన్నారు. మండల పరిధిలోని చదలాడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను శనివారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీరమణి మాట్లాడుతూ రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డుల ట్యాంపరింగ్, ఒకరి భూమి మరొకరి పేరున రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అక్రమాలకు తావు లేకుండా పాస్‌పుస్తకాలను ముద్రించడం జరిగిందని అన్నారు. రైతులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని, కొత్త పాసు పుస్తకాల పంపిణీ ఈనెల 9వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని, ప్రతీ మండలంలో రోజుకు ఒకటి లేదా రెండు గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ డేటాలో లేదా పాస్ పుస్తకాల్లో ఏమైనా తప్పులుంటే సంబంధిత రైతులు స్థానిక వీఆర్వో, సర్వేయర్ లేదా తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఫిర్యాదు చేసిన రెండు నుంచి మూడు వారాల వ్యవవధిలోనే లోపాలను సరిదిద్ది సరైన పత్రాలను అందజేస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి.

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 03;** ఉభయగోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే బండారు సత్యనందరావు స్థానిక నాయకులతో కలిసి నూకాంబికా అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ వీరి అప్పారావు, ఈవో వీర్రాజు చౌదరి ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ముఖ మండప నిర్మాణానికి చింతలూరు గ్రామానికి చెందిన గన్ని సూర్య ప్రభాకర చౌదరి (సూరిబాబు),వెంకటరమణ దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రూ.1,00,116లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వీరి అప్పారావు కార్యనిర్వాహణాధికారి ఉండవల్లి వీర్రాజులకు అందజేశారు.దాతలను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి, వైట్ల గంగరాజు, సొసైటి అధ్యక్షులు వంటిపిల్లి సతీష్,నల్లా వెంకన్న, నూకాంబిక అలయ కమిటి మాజీ చైర్మన్ వైట్ల శేషుబాబు, గన్ని వెంకట్రావు, కూటమి నాయకులు అలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల గిరి ప్రదక్షిణ చేసిన తుమ్మలపల్లి రమేష్.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 3:** జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,శివ ముక్కోటి సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలో గల అరుణాచలంలో నిర్వహించిన గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని శ్రీగిరిప్రదక్షిణ చేశారు.ఈ సందర్భంగా అరుణాచలేశ్వరుని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ నాతో నేను నాలో నేను
అదే ఆలోచనతో చేసేదే అరుణాచల గిరి ప్రదక్షిణ అని, ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, మా అదినేత పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు, గండేపల్లి జనసేన నాయకులు మేడిబోయిన శ్రీను,నల్లల శివ, కిర్లంపూడి జనసేన నాయకులు దాడి చిన బుజ్జి, పాలెం బాబి, ఓంకార్,గట్టుం శ్రీనివాస్, శివ రాజు, గోనేడ రాజు ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 3** : పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 10 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,00,620, అన్నదాన విరాళాల ద్వారా రూ. 63,611, కేశ ఖండన ద్వారా రూ. 1720 తులాభారం ద్వారా రూ. 350, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 12,630, మొత్తం రూ. 1,78,931
ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల రెండు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ మొయిళ్ళ సంధ్య, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.



- రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీతో భూ యజమానుల హక్కులను కాపాడుతున్న కూటమి ప్రభుత్వం.
- చింతలూరులో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు.

**ఆలమూరు, పెన్ పవర్,జనవరి 03;** ప్రభుత్వ నూతనంగా అందిస్తున్న రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు రైతన్నల ఆస్తులకు పరిరక్షణగా నిలుస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం చింతలూరులో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ గ్రామసభలు, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతుల యాజమాన్య హక్కులను కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిందని అన్నారు. ఆ దుర్మార్గపు చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసిందన్నారు. పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా వ్యవహరించిందని అన్నారు. జగన్ తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకల పాసు పుస్తకాలు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామన్నారు.ప్రతి పట్టాదారు పాసు పుస్తకం మీద క్యూఆర్ కోడ్ ఉందని ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే మీ భూమి లొకేషన్ ఎక్కడ ఉందో తెలుస్తుందని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించి డిజిటలైజేషన్ చేసి భూ యజమానుల హక్కులు పరిరక్షించడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో తలెత్తిన రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్గని కరుణ, తెదేపా మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ప్రముఖ వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు,నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి,వైట్ల గంగరాజు,సొసైటి అధ్యక్షులు వంటిపిల్లి సతీష్,నల్లా వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ కేతా రాంబాబు దండంగి మమత,వైట్ల శేషుబాబు, కాలా ప్రసాద్ తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రెయిలీ జయంతి



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 3 :** అంధుల స్ఫూర్తి ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని మండల విద్యాశాఖాధికారి వి.ఆర్.కె. చౌదరి అన్నారు. అంధులకు అక్షర లోకాన్ని చూపించిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు స్థానిక భవిత కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి ఎంఇవో, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ స్వశక్తి, పట్టుదలతో అంధులు చదివేందుకు బ్రెయిల్ లిపి తయారు చేసి వారి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. దివ్యాంగ విద్యార్థులు బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలని, అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గెద్దం పెదకాపు, జవహర్ లాల్ నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రమేష్, భవిత ఉపాధ్యాయులు బి. దుర్గాప్రసాద్ రెడ్డి, బత్తిన ఆనందరావు, చంద్రమాంపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం. భవాని, తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా.

ఎమ్మెల్యే బండారు సత్యనందరావు.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 03;** ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలయంలో ధనుర్మాసం శనివారం పర్వదిన సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బండారును ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి నరేంద్ర కుమార్, ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకర్చార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారుకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబును ప్రత్యేకంగా అభినందించి ఎమ్మెల్యే బండారు సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించునున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదల సత్తిబాబు, వంటిపల్లి పాపారావు,వంటిపల్లి సతీష్ కుమార్ ఈదల రాంబాబు, బొబ్బా రాంబాబు, ఈదల నల్లబాబు,వక్కపట్ల లక్ష్మణరావు, రామానుజనుల శేషగిరిరావు, కేతా రాంబాబు, మానేపల్లి శ్రీనివాస్, భావన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య అనేది కేవలం జ్ఞానం కాదు.. సామాజిక మార్పు కు ఆయుధం.



**యూటీఎఫ్ అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 3:** విద్యా అనేది కేవలం జ్ఞానం కాదు సామాజిక మార్పుకు ఆయుధమని సావిత్రిబాయి పూలే నమ్మి తన జీవితాన్ని అంకితం చేశారని యుటిఎఫ్ ప్రత్తిపాడు మండల అధ్యక్షుడు కోటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జాన్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషి భారత సామాజిక ఉద్యమాలకు పునాది వేసిందని మహిళల హక్కుల కోసం చేసిన సేవలకు గుర్తింపుగా 1852లో బ్రిటిష్ ప్రభుత్వం ఆమెను సత్కరించడం జరిగిందని చెప్పారు.మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండి నేటి మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎంవి రమణ,మండల అసోసియేట్ మహిళా అధ్యక్షురాలు సి హెచ్ వి సూర్యవతి,జిల్లా కార్యదర్శి వి వి రమణ,జిల్లా కుటుంబ సంక్షేమ కార్యదర్శి రామలింగేశ్వర రావు , మండల ప్రధాన కార్యదర్శి, అసోసియేటెడ్ అధ్యక్షులు ఎస్. నాగేశ్వరరావు, కోశాధికారి స్వామి కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి డి రాజబాబు,మరియు ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రత్తిపాడు మినర్వా విద్య సంస్థల్లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మినర్వా స్కూలు ప్రధానోపాధ్యాయులు మహేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ కుమార్, కే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టింటికి మరిడమ్మ గరగలు



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 3 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి తొలి గరగలను సాంప్రదాయం ప్రకారం అమ్మవారి పుట్టిల్లు అయిన సామర్లకోటకు తీసుకువెళ్లారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వేద పండితులు నిర్ణయించిన ముహూర్తం మేరకు గరగలను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గరగలను తీసుకువెళ్లారు. అక్కడ పానుపు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మళ్లీ ఆ గరగలను ఆలయానికి తిరిగి తీసుకురానున్నట్లు మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:editorpenpower @gmail.com

# గంజాయి జోలికి వెళ్లకండి జీవితాలను నాశనం చేసుకోవద్దు

ఏఎస్పీ బొడ్డు హేమంత్

**చింతూరు, పెన్ పవర్ జనవరి 3 :**గంజాయి జోలికి వెళ్లవద్దని, దాని వల్ల జీవితాలు పూర్తిగా నాశనం అవుతాయని చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి వ్యతిరేక కార్యక్రమాల్లో భాగంగా శనివారం చింతూరులో అభ్యుదయ సైకిల్ ర్యాలీ, వేగంగా నడక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్, సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కల్లేరు అడ్డరోడ్డు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎర్రంపేట, చింతూరు పోలీస్ స్టేషన్ మీదుగా రాజీవ్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పాల్గొన్నవారు గంజాయి వద్దు, గంజాయి జోలికి వెళ్లొద్దు, జీవితాలను నాశనం చేసుకోవద్దు అంటూ నినాదాలు చేశారు.

ర్యాలీ అనంతరం ఏఎస్పీ హేమంత్ మాట్లాడుతు 2025 నవంబర్ 11వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ డీఐజీ, ఐజీ, ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు శనివారంతో ముగియనున్నాయని, శ్రీకాకుళం జిల్లాలో జరిగే కార్యక్రమంతో ఈ ఉద్యమానికి ముగింపు పలుకుతామని చెప్పారు.

గంజాయి సేవించడం, సాగు చేయడం, రవాణా చేయడం, రవాణాకు సహకరించడం అన్నీ చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో అల్లూరి జిల్లాలో సుమారు 40 వేల కిలోల



గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. గంజాయి నిర్మూలనకు ప్రజలు, పౌరులు, రాజకీయ నాయకులు, మీడియా మిత్రులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా గంజాయి నిర్మూలనపై అవగాహన పెంపొందించేందుకు స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాల, డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ హై స్కూల్, భాస్కర విద్యానికేతన్ హై స్కూల్ తదితర విద్యాసంస్థల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్నమాణిక్యం, భాస్కర విద్యానికేతన్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పాఠశాలలు కళాశాలల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 03;**భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పుష్పాలతో నివాళులర్పించారు. బాలికా విద్య, బలహీన వర్గాల విద్య, స్త్రీల హక్కులు, సమాజంలోని అసమానతలపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటాన్ని ప్రధానోపాధ్యాయులు బొబ్బా రామయ్య చౌదరి వివరించారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలని సూచించారు. అనంతరం సర్పంచ్ గుణ్ణం రాంబాబు పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయరాలను ఘనంగా సత్కరించి అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకదుర్గ, ప్రసన్నకుమారి, వి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది-జగదీశ్వరి



**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 3:**అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర క్రీడ సాధికారిత సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.పోలవరం మండలం కార్మెల్ పురం గ్రామానికి చెందిన అభిమాల్ల సత్యనారాయణకు చెందిన ఇల్లు ప్రమాదవశత్తు అగ్నికి ఆహుతి అయింది.ఈ ప్రమాదంలో ఇంటితోపాటు ఇంట్లో ఉన్న వస్తువులు కాలి బూడిద అయ్యాయి.విషయం తెలుసుకున్న జగదీశ్వరి టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ దంపతులు హుటాహుటిన ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.తమ వంతు సహాయంగా పదివేల రూపాయల నగదును బాదిత కుటుంబీకులకు అందజేశారు.సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు.ప్రభుత్వపరంగా రావాల్సిన సహాయాన్ని వచ్చే విధంగా చూస్తామని వారికి భరోసా ఇచ్చారు.అలాగే ప్రభుత్వ గృహం మంజూరుకు కృషి చేస్తామని జగదీశ్వరి విజయ నాయక్ దంపతులు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా-జగదీశ్వరి



**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 3 :**రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర క్రీడా సాధికారిత సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు.పోలవరం మండలంలోని చేగుంటపల్లి గ్రామంలో ఉన్న జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎస్టియు క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయ సంఘాలను ఉద్దేశించి మాట్లాడారు.నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అన్నారు.యువతను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.అయితే దీర్ఘకాలికంగా ఉపాధ్యాయులు పది సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం-ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 3 :**నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు.గోపాలపురం మండల పరిషత్ సమావేశం స్థానిక సమావేశపు మందిరంలో శనివారం నిర్వహించారు.ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే మద్దిపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధికి పట్టుకొమ్మలు అన్నారు.ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలని అనంతరం ప్రజా సంక్షేమం అభివృద్ధి పై అందరూ కలిసి దృష్టి పెట్టాలన్నారు.అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు.అలాగే అధికారులు అభివృద్ధిలో భాగస్వాములవుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు,ఎంపీడీవో జి.రాజ మనోహర్,వైస్ ఎంపీపీ లు నారాయణమ్మ, వెంకటేశ్వరమ్మ,ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు,అధికారులు పాల్గొన్నారు.ఇదిలా ఉంటే సమావేశానికి ముందు ఎమ్మెల్యే వెంకట్రాజు నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా 76 మంది బాధితులకు 70 లక్షల రూపాయలు చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు వారి కుటుంబీకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే వెంకట్రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## హిందూ ధర్మ సమ్మేళనం

* ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా చింతూరులో



**చింతూరు పెన్ పవర్ జనవరి 3:**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సంఘం చేస్తున్న నిరంతర సేవలు గ్రామస్థాయికి చేరేలా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా చింతూరులో హిందూ ధర్మ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.

జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముందుగా భాస్కర విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను ఆలపించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా చిన్మయి మిషన్, ఏలూరు కు చెందిన పూజ్య స్వామి పూర్వజానంద సరస్వతి పాల్గొని సనాతన ధర్మంపై ప్రసంగించారు.

సనాతన ధర్మం మానవ మనుగడకు పునాదిగా నిలిచిన ధర్మమని, ప్రాచీన కాలం నుంచి నేటి వరకు మానవులు ఎలా జీవించాలి, ఎలా అభివృద్ధి చెందాలి అనే మార్గాన్ని చూపిందని ఆయన తెలిపారు. ఆంగ్లేయులు భారత ప్రజల బలాలను తగ్గించేందుకు, హిందూ ధర్మాన్ని అణచివేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారని, భారతీయుల జీవనశైలి, అలవాట్లను మార్చి ప్రజలను శక్తిహీనులుగా మార్చే యత్నం చేశారని అన్నారు. హైందవ చైతన్యమే భారత సంక్షేమమని, భారత సంక్షేమమే లోక కళ్యాణమని పేర్కొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు జీవన విధానంలో మార్పులు అవసరమని సూచించారు. రాత్రి 8 గంటలకల్లా నిద్రించి, తెల్లవారుజామున 4 లేదా 5 గంటలకల్లా లేచి విద్యాభ్యాసం చేస్తే జ్ఞాపకశక్తి పెరిగి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సనాతన ధర్మాన్ని ఉద్దేశించి పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం చింతూరు హరే శ్రీనివాస కోలాట కళా బృందం కోలాట ప్రదర్శన నిర్వహించింది. అలాగే గిరిజన మహిళలు తమ సంప్రదాయ రేలా రేలా నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించారు.

ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా సహ కార్యవాహ్ గడ్డం రాంబాబు, కుంట చైతన్య స్కూల్ కరస్పాండెంట్ బొమారెడ్డి రమణి, కుంట గోపాల్ (టీచర్), చింతూరు సంగ్ అధ్యక్షులు డా. పీబీజీ గంగాధర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచుల కృషి మరువలేనిది

గంగవరం ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం



**గంగవరం, పెన్ పవర్, జనవరి 3:**మండలంలోని గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో అంకితభావంతో కృషి చేశారని, వారు మండల అభివృద్ధికి అందించిన సహాయ సహకారాలు మరువలేనివని గంగవరం మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) పల్లాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం అన్నారు.శుక్రవారం మండల పరిషత్ సమావేశం సందర్భంగా మండలంలో ఉన్న 17 మంది గ్రామ సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, రామ తులసి, కో-ఆప్షన్ సభ్యుడు ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలులో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో సర్పంచులు ముందుండి పనిచేశారని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని సర్పంచులను అభినందించారు.

## గంజాయి జోలికి వెళ్లకండి జీవితాలను నాశనం చేసుకోవద్దు

అడ్డతీగల సీఐ నరసింహమూర్తి ప్రజలకు హితవు



**గంగవరం, పెన్ పవర్, జనవరి 3 :**గంజాయి సేవించడం వల్ల జీవితాలు పూర్తిగా నాశనం అవుతాయని, యువత ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి జోలికి వెళ్లవద్దని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గంజాయి వ్యతిరేక కార్యక్రమాల్లో భాగంగా శనివారం గంగవరం పట్టణంలో అభ్యుదయ సైకిల్ ర్యాలీ, వేగంగా నడక కార్యక్రమాన్ని ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ నరసింహమూర్తి మాట్లాడుతూ, "గంజాయి వద్దుడ గంజాయి జోలికి వెళ్లొద్దుడ జీవితాలను నాశనం చేసుకోవద్దు" అంటూ ప్రజలకు హితబోధ చేశారు.2025 నవంబర్ 11వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ డీజీపీ, ఐజీ, ఎస్పీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గంజాయి వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు శనివారంతో ముగియనున్నాయని చెప్పారు.గంజాయి సేవించడం, సాగు చేయడం, రవాణా చేయడం, రవాణాకు సహకరించడం అన్నీ చట్టరీత్యా నేరాలని స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలనకు ప్రజలు, పౌరులు, రాజకీయ నాయకులు, మీడియా మిత్రులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలె సేవలు స్ఫూర్తిదాయకం యూటిఎఫ్ మహిళా నాయకులు



**గంగవరం, పెన్ పవర్, జనవరి 3:**భారతీయ సామాజిక సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలె మహిళా సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటిఎఫ్) గంగవరం మహిళా కమిటీ నాయకులు కొనియాడారు.

వేములోవలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం యూటిఎఫ్ గంగవరం మహిళా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. మల్లమ్మ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా యూటిఎఫ్ గంగవరం మహిళా అధ్యక్షురాలు ఎల్. రుక్మిణి దేవి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలె భారతీయ సామాజిక సంస్కర్తగా, ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన మహనీయురాలని తెలిపారు. మహిళా సాధికారతకు ఆమె చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.మహిళా కమిటీ కన్వీనర్ కారం లక్ష్మి మాట్లాడుతూ, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన సావిత్రిబాయి పూలె తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కుల వ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ శూద్రులు, అస్పృశ్యులు, మహిళల హక్కుల కోసం ఆమె నిరంతరం ఉద్యమించారని తెలిపారు.

యూటిఎఫ్ గంగవరం ప్రధాన కార్యదర్శి సిహెచ్. రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలె ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా స్త్రీల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మిస్ట్రెస్ కె. మల్లమ్మ, మహిళా కమిటీ కన్వీనర్ కారం లక్ష్మి, జిల్లా కౌన్సెలర్ బి. వంశీప్రియ, సీనియర్ ఉపాధ్యాయిని సిహెచ్. చిన్న సత్యవతి, పి. మీనా కుమారి, లావణ్య, కుసుమ కుమారి, ఎఫ్డబ్ల్యూఏ కార్యదర్శి కె. వెంకన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## నేటి వనితకు స్ఫూర్తి సావిత్రిబాయి పూలే.

రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 03.**ఆధునిక యుగంలో వనిత అన్ని రంగాలలో ముందుండి పురుషునికి దీటుగా అత్యున్నత పదవులలో కొనసాగుతున్నారని అటువంటి వారందరికీ సావిత్రిబాయి పూలే స్ఫూర్తిదాయకులని రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఉపాధ్యాయులను సత్కరించరు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె బాటలో యువత పయనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, అకసాపు స్వామి పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, అధికారులతో పాటు కూటమీ నాయకులు పాల్గొన్నారు

# నేడు గంగవరంలో హిందూ సమ్మేళనం-విజయవంతంకై విస్తృత ప్రచారం

**గంగవరం, పెన్ పవర్ ,జనవరి 3:**హిందూ ధర్మం హిందూ సంస్కృతి పరిరక్షణకై హిందూ సమాజాన్ని చైతన్య పరచాలని ఉద్దేశంతో ఈ నెల 4న గంగవరంలోని పోతురాజు బాబు గుడి వద్ద ఏర్పాటుచేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ బిజెపి నాయకులు ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ నాయకులు శనివారం గంగవరంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. నాలుగో తేదీన జరిగే సమ్మేళనం ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్యనారాయణమ్మ ,
వెంకటేశ్వర్లు దొర, జనసేన అధ్యక్షుడు సిద్దు, దార్మిక సంఘాల ప్రతినిధులు చిన్నారావు, శ్రీనివాస్ అబ్బాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపాలెంలో నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

రెవెన్యూ సదస్సులో రైతులకు పాస్ పుస్తకాలు అందజేత



**కాజులూరు, పెన్ పవర్, జనవరి 3:**కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో శనివారం స్థానిక రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి. వేగేశ్వరరావు సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని భూ యజమానులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూమికి సంబంధించిన వివరాల్లో ఏవైనా హెచ్చుతగ్గులు ఉన్నట్లయితే ఈ నెల 9వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యను పరిశీలించి పరిష్కారం చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు.గతంలో జారీ చేసిన పాత పట్టాదారు పాస్ పుస్తకాలు రైతుల వద్ద ఉంటే, వాటిని రెవెన్యూ అధికారులు లేదా వీఆర్వోలకు అప్పగిస్తే ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, ఏఎంసీ డైరెక్టర్ రెడ్డి శేషారావు, గొల్లపాలెం సొసైటీ అధ్యక్షులు అంగర కృష్ణ గౌడ్, కోక హరిబాబు,పిల్లారి శెట్టి రాంబాబు, ఒంటెద్దు వెంకటేశ్వరరావు, శ్రీరామ్ మూర్తి,వీఆర్వోలు శ్రావణి, శ్రీను, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. సూర్యప్రకాష్ రావు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ రెవెన్యూ సిబ్బంది, నీటి సంఘం అధ్యక్షులు సలాది శ్రీను, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శివుడి సన్నిధిలో వైసీపీ రాజకీయాలు తగవు

హిందూ ధర్మ పరిరక్షణకు కూటమి కట్టుబాటు నేతల ఆగ్రహం



**రామచంద్రపురం/ద్రాక్షారామం, పెన్ పవర్,జనవరి 3:** ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోని కపాలేశ్వర స్వామి ఘట్టంలో శివలింగం పునఃప్రతిష్ట చేసిన అంశంపై వైసీపీ నాయకులు రాజకీయాలు చేయడం సరికాదని కూటమి పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రి చిట్టిబాబు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబ శివరావు తదితరులు మాట్లాడుతూ, శివలింగం ధ్వంసం ఘటనకు వెంటనే స్పందించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చర్యలతో 8 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు శివలింగ పునఃప్రతిష్ట చేశారని, దీనిపై వైసీపీ నాయకులు అపోహలు సృష్టించడం తగదన్నారు. దైవ సన్నిధిలో రాజకీయాలు మానుకోవాలని, హిందూ ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు దునే శ్రీనివాస్, పుల్లెల రామ్మూర్తి, ఆగేటి శ్రీకృష్ణ, వాడ్రేవు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.ం

## ఏపి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి ప్రమాణ స్వీకారంలో పెదపళ్ల టిడిపి నేతలు



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 03;**ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి శనివారం తాడేపల్లి లో బాధ్యతలు చేపట్టారు. తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆలమూరు మండలం పెదపళ్లకు చెందిన టిడిపి నాయకులు నామాల వెంకటేశ్, గన్ని గణేశ్, ఈదర రాజశేఖర్,గొడితి చరణ్,చిరుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఛైర్మన్ను వారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కాజులూరు మండలంలో రాజముద్రతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



శలపాక, ఆర్యవటం, గొల్లపాలెం గ్రామాల్లో రైతులకు పాస్ పుస్తకాలు అందజేత

**కాజులూరు, పెన్ పవర్ జనవరి 3:**కాజులూరు మండల పరిధిలోని శలపాక, ఆర్యవటం, గొల్లపాలెం గ్రామాల్లో శనివారం నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ జి.ఆర్. ఠాగూర్, కాజులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) ఆధ్వర్యంలో భూ హక్కు యజమానులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు.ముందుగా శలపాక గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన రెవెన్యూ సమావేశంలో తణుకువాడ రైతు, మాజీ జెడ్పీటీసీ గుత్తుల బుల్లిరాజు, పోలినాటి ధర్మరాజు తదితర రైతులకు తహశీల్దార్ ఠాగూర్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 9వ తేదీ వరకు పంపిణీ కొనసాగుతుందని, ఆ తర్వాత కూడా రైతుల భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు. రైతులు ఎవరూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.
అలాగే ఆర్యవటం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ ఠాగూర్ మాట్లాడుతూ, రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని తెలిపారు. గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వం అందిస్తున్న సుమారు 500 సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అంతా ఆన్‌లైన్ విధానంలో నడుస్తోందని, భూ పంపిణీ, భూ క్రయ విక్రయాల అనంతరం పేరు మార్పు, ఎఫ్‌లైన్ నమోదు కోసం మ్యూటేషన్ దరఖాస్తులు సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా చేసుకోవచ్చని రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. రైతులు తమ వద్ద ఉన్న పాత పాస్ పుస్తకాలను అప్పగించి, రాజముద్ర తో కూడిన నూతన పాస్ పుస్త కాలను స్వీకరించాలని సూచించారు. ఆర్యవటం గ్రామంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో తహశీల్దార్ ఠాగూర్, మండల టీడీపీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), సొసైటీ చైర్మన్ కోట తాతబ్బాయి, జెడ్పీటీసీ వనుం వెంకట సుబ్బారావు, రెడ్డి శేషారావు, చందాల ఆదినారాయణ తదితర కూటమి నాయకుల చేతుల మీదుగా రైతులకు పాస్ పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో శలపాక గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు, ఆర్ ఐ పి.వేగేశ్వరరావు, వీఆర్వో ఎం. శ్రీరాములు, డిజిటల్ అసిస్టెంట్ భాస్కర్, సుధాకర్, ధనకుమారి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తాడి రామారెడ్డి, మాధవరపు దొరబాబు, సలాది వీరభద్రరావు, చంద్రు రుద్రరాజు చౌదరి, మాధవరపు చిన్నబాబు, దడాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆర్యవటం గ్రామంలో గ్రామ సర్పంచ్ వనుం సూర్యావతి, వీఆర్వో ఆర్.రాయుడు, చందాల బాబి, సలాది శ్రీనివాసరావు, అంగర కృష్ణ, కోకా హరి, డాక్టర్ బాబు, తాతబ్బాయి, బంధనపూడి వీఆర్వో దేగల సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పి. భీమారావు, పి.సత్తిబాబు,బూత్ కన్వీనర్లు, యూనిటీ ఇన్‌చార్జీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.
అలాగే కాజులూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రసార కార్యదర్శి (ఏఎంసీ డైరెక్టర్) రెడ్డి శేషారావు , కూటమి నాయకులు,కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి ఆలయ సిబ్బందికి స్వామివారి చిత్రపటాలు బహూకరణ

**నూతన సంవత్సర పురస్కరించిన ఆలయ సిబ్బందికి సేవకులకు చిత్రపటాలు బహుకరించిన ఆలయ ఈవో బి వెంకటరమణమూర్తి**



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 3:**ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.
తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి బి. వెంకటరమణమూర్తి ఆలయ సిబ్బంది, సేవకులకు స్వామివారి చిత్రపటాలను అందజేశారు. నూతన సంవత్సర ప్రారంభంలో ఈ కార్యక్రమం నిర్వహించడం శుభకరమని ఆయన పేర్కొన్నారు.
ఈవో మాట్లాడుతూ, స్వామివారి అనుగ్రహంతో భక్తులందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. శివ ముక్కోటి ఏకాదశి వంటి పవిత్ర దినాల్లో భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారని, దర్శన, ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు.
భక్తులు స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారని, ఆలయంలో శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో పర్వదినం ముగిసిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు."

## ఎలమంచిలి నియోజకవర్గంలో వీఎమ్ఆర్డీఏ చైర్మన్, మెట్రోపాలిటన్ కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన

**విశాఖ దక్షిణం పెన్ పవర్, జనవరి 03 :**ఎలమంచిలి నియోజకవర్గంలో అభివృద్ధి అవకాశాలను పరిశీలించేందుకు వీఎమ్ఆర్డీఏ ఎం.వి. ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిష నర్ ఎన్. తేజ్ భరత్, ఐఏఎస్ క్షేత్ర స్థాయి ప ర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో ఎల మంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ వారితో కలిసి పాల్గొన్నారు.రాంబిల్లి మండలంలోని హరిపురం, పంచదార్ల గ్రామా లతో పాటు మునగపాక మండలంలోని చెర్లో పాలెం గ్రామాల్లో అభివృద్ధికి అనుకూలమైన భూములను వారు పరిశీలించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పట్టణాభివృ ద్ధి, గృహ నిర్మాణాలకు అనువైన ప్రాంతాలపై అధికారులతో చర్చించారు.అనంతరం అసం పూర్తిగా మిగిలి ఉన్న చౌడువాడ ఎంఐజి లేఅవుట్‌ను సందర్శించిన చైర్మన్, కమిషనర్ పనుల పురోగతిని సమీక్షించారు. లేఅవుట్ పనులను సత్వరమే అన్ని విధాల పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో వీఎమ్ఆర్డీఏ ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ఎస్టేట్ అధికారి దయా నిధి, ప్రధాన ప్రణాళికాధికారిణి శిల్పా, కార్య నిర్వహక ఇంజనీర్ రాంబాబు తదితర అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలు స్ఫూర్తిదాయకం



విశాఖ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షుడు కె.కె. రాజు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 03 :**మహిళా విద్యా ఉద్యమ పితామహురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని పుర స్కరించుకుని జిల్లా బీసీ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఉదయం విశాఖపట్నం మద్దిలపాలెం కృష్ణ కాలేజ్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహిళల విద్య, సమానత్వం కోసం సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని, ఆ మె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, డిప్యూటీ మేయర్ కట్టామురి సతీష్, ఎస్.ఈ.సి సభ్యులు జహీర్ అహ్మద్ పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర, జోనల్, జిల్లా అను బంధ సంఘాల అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్, పెడాడ రమణి కుమారి, సునీల్ మెత్త, బోని శివ రామకృష్ణ, శ్రీదేవి వర్మ, నీలి రవి, మారుతి ప్రసాద్, పిలా ప్రేమ కుమార్, వడాది దిలీప్, సేనాపతి అప్పారావు, దేవర్ మర్కడే యాల తదితరులు హాజరయ్యారు.మాజీ చైర్మన్లు అలంపల్లి రాజబాబు, కార్పొరేటర్లు బి.పి.ఎన్ కుమార్ జైన్‌తో పాటు పార్టీ నాయకు లు రామన్న పాత్రుడు, దేముడు మాస్టర్, బయ్యవరపు రాధ, భాను, పితల మహేష్, మల్ల శ్రీనివాస, ఇప్పిల పార్వతి, కోన శంకర రావు, సాగర్, చొక్కర శేఖర్, బల్ల శ్రీను, పితల గోవింద్, వెంకట రావు, పోతిని హరికృష్ణ, శ్రీనివాస్ ఆరో, భవాని శంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లాలో 17 మంది గంజాయి నేరస్తులపై పిట్ ఎన్ డి పి ఎస్ చట్టం ప్రయోగం

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు :ఎస్పీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 3:**రాష్ట్రంలో గంజాయి నిర్మూలన లో భాగంగా గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు, కొనుగోలు చేసే కరుడుగట్టిన నేరస్తులపై ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వం పరకారం నిర్ణయం ప్రకారం రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు పోలీసులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు జిల్లాలో 17 మంది గంజాయి నేరస్తులపై పిట్ ఎన్ డి పి ఎస్ చట్టం ప్రయోగించి నట్లు జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి ప్రభుత్వానికి 19 మంది గంజాయి నేరస్తులపై ప్రతి పాదనలు పంపగా వారిలో 17 మందికి ప్రభుత్వం చట్టం ప్రయోగానికి అనుమతి ఇచ్చిందని ఎస్పీ తెలిపారు. దేశంలో మాధవి ద్రవ్యాలు (డ్రగ్స్ మత్తు పదార్థాల నియంత్రణకు పిట్ చట్టం తీసుకువచ్చిందని అన్నారు. ఈ చట్టం ప్రకారం నేరస్తులను సంవత్సరం పాటు నిర్బంధ జైలు శిక్ష ఉంటుందని నేరస్తుల ప్రవర్తన బట్టి మరి కొంతకాలం శిక్ష కాలాన్ని పెంచవచ్చునని, అంతేకాకుండా నేరస్తుల ఆస్తులను జప్తు చేసే చేసే అధికారం ఉంటుందన్నారు.
ప్రభుత్వం అనుమతించిన 17 మందిలో 7 గురు ఇప్పటికే సెంటర్ జైల్లో ఉన్నారని, మరో ఆరుగురు ని అరెస్టు చేశామని మరో నలుగురిని త్వరలో పట్టుకుని సెంట్రల్ జైలుకు పంపిస్తామని మరికొందరు గంజాయి నేరస్తులపై నిఘా ఉందని ఆయన తెలిపారు .
చట్టం ప్రయోగించిన వారిలో వాసంశెట్టి దుర్గాప్రవీణ్ అలియాస్ బబ్లు, మందపాక మణికంఠ, గుట్టేటి గోవిందరాజు, కాళ్ళ నరేష్, ఆనసూరి మహేష్, రేగుళ్ల వినోదు, గంట వీర్రాజు, జైల్లో ఉన్నారన్నారు. ప్రస్తుతం అరెస్టు చేసిన వారిలో తోట పార్వతి, భీమవరపు ఆదిలక్ష్మి ,బహదూర్ రామ్, షేక్ అమీనా బేగం, ద్వారా ప్రకాష్, ఉయ్యూరి సుధీర్ అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిలో రౌడీషీట్రులు 4, బ్లేడ్ బ్యాచీలు 2, 11 మంది ఇతరులు ఉన్నారని ఎస్పీ తెలిపారు. నగరంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై నగర బహిష్కరణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మంది ఇతరులు ఉన్నారని ఎస్పీ తెలిపారు.

## గంటి గ్రామంలో హత్యాయత్నం కేసు నమోదు, పీస్ కమిటీ ఏర్పాటు




**కొత్తపేట, పెన్ పవర్, జనవరి 3:**కొత్తపేట మండలం గంటి గ్రామంలో జరిగిన హత్యాయత్న ఘటన కలకలం రేపింది. గంటి గ్రామానికి చెందిన కర్రీ సత్యసాయి నాగదుర్గారావు (తండ్రి శ్రీను) ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం 31 డిసెంబర్ 2025 రాత్రి గంటి వైన్ షాప్ వద్ద ఫిర్యాదిదారి చిన్నాన్న కుమారుడు కర్రీ దుర్గామణికంఠ, దేవుడు మహేష్‌లతో గంటి పెద్దపేటకు చెందిన కన్నా, విశాల్, నానీల మధ్య గొడవ జరిగింది. అదే గొడవను మనసులో పెట్టుకుని 02 జనవరి 2026 సాయంత్రం సుమారు 6.30 గంటలకు రావులపాలెం నుంచి ఇంటికి వస్తున్న దుర్గామణికంఠను గంటి గ్రామం దుర్గమ్మ గుడి సెంటర్ వద్ద అడ్డగించి మరోసారి గొడవకు దిగారు. ఈ సమయంలో కన్నా తన వద్ద ఉన్న కత్తితో దుర్గామణికంఠను ఎడమవైపు కడుపులో పొడిచినట్లు, అడ్డుపడిన ఫిర్యాదిదారిని కూడా ఎడమ కాలుపై కత్తితో గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. విశాల్, నానీలు కూడా ఇద్దరిపై దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయపడిన ఇద్దరినీ 108 అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.
పీస్ కమిటీ ఏర్పాటు:
ఈ ఘటన నేపథ్యంలో గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు గంటి గ్రామంలో పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ చ.విద్యాసాగర్, కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర, తహసీల్దార్ వై.రాంబాబు పాల్గొన్నారు. హత్యాయత్న ఘటనపై ఎటువంటి అపోహలు, ఉద్రిక్తతలకు తావు లేకుండా గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగించాలని డీఎస్పీ సూచించారు. సమావేశంలో కాపు, ఎస్సీ మాల కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి, ఏవైనా సమస్యలు ఉంటే అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## మందపల్లి మందేశ్వర స్వామి ఆలయంలో శివ ముక్కోటి ఉత్సవాల ఆదాయం రూ.3.91 లక్షలు



**కొత్తపేట, పెన్ పవర్, జనవరి03;**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర శనీశ్వర స్వామి దేవస్థానంలో ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన శివ ముక్కోటి ఉత్సవాలకు విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన వివిధ అభిషేకాలు, పూజలు, హోమాల ద్వారా మొత్తం రూ.1,60,160/- ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అలాగే అన్నప్రసాదం విరాళాలుగా రూ.51,207లు, పరోక్ష పూజల ద్వారా రూ.1,79,800 లు సమకూరినట్లు వెల్లడించారు.
మొత్తంగా ఉత్సవాల సందర్భంగా ఆలయానికి రూ.3,91,167 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయక కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు. భక్తుల సహకారంతో ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించగలిగామని ఆయన పేర్కొన్నారు.